VIJAYAWADA. Regd. No. R/VJ 39

ఉదయం ★★★ Telephones : 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం!
వారం వారం తప్పక చదవండి.
వెల : 60 పైసలు

సంపుటి 15
సంచిక 85

విజయవాడ, సెప్టెంబరు 25. 1974 బుధవారం

4 పేజీలు
25 పైసలు

శ్రీ విశ్వనాథ పిక్చర్ ప్యాలెస్-చిలకలూరిపేట
నేడే విడుదల
ఉదయం ఆటతో ప్రారంభం !
ఇరాన్ పిక్చర్స్ వారి ఖానె ఖుదా
(మక్కా యాత్ర) టెక్నికలర్
చిత్రభారతి రిలీజ్

123271

బీహార్‌లో జనసంఘ నాయకుడు శ్రీ బాజ్‌పాయ్ అరెస్టు : ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద

పాట్నా, సెప్టెంబర్ 24 — జనసంఘ్ నాయకుడు శ్రీ ఎ. బి. బాజ్‌పాయ్‌ని నేడు మోతిహారీలో ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టుచేశారు.

జనసంఘ్ ఎం. పి. ప్రొఫెసర్ రామ్ కృపాల్‌సింగ్ ముజఫర్‌పూర్‌నుంచి పి. టి. ఐ.కి టెలిఫోనుచేసి ఈ విషయంచెప్పారు.

ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టుఅయి ప్రస్తుతం మోతిహారీ జైలులో వున్న డిటెన్యూలను కలుసుకొనడానికి శ్రీ బాజ్‌పాయ్ అధికారుల అనుమతి కోరగా, ఆయనకు అనుమతి మంజూరు చేశారని ఆయన అన్నారు.

జైలులోని సత్యాగ్రహులను కలుసుకొనడానికి మోతిహారీలో అధికారులు అనుమతించకపోవడంతో అయిదు వేలమందితో కలిసి శ్రీ బాజ్‌పాయ్ నిన్నరాత్రి జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయం ముందు ధర్నా చేశారు.

డిటెన్యూలను కలుసుకొని శ్రీ బాజ్‌పాయ్ వెలుపలకు వచ్చిన వెంటనే "మీసా" క్రింద అరెస్టుచేస్తున్నట్టు ఆయనకు ఉత్తర్వు అందచేసి, అరెస్టుచేశారని కూడా ప్రొఫెసర్ కృపాల్‌సింగ్ తెలియజేశారు.

శ్రీ బాజ్‌పాయ్ సెప్టెంబర్ 21వ తేదీ నుంచి రాష్ట్రంలో పర్యటిస్తూ శ్రీ జయప్రకాష్ ఆందోళనకు మద్దతుగా బహిరంగ సభలలో ప్రసంగిస్తున్నారు.

శ్రీ బాజ్‌పాయ్‌తో మరిఇద్దరు జనసంఘ్ నాయకులను—బీహార్ జనసంఘ్ అధ్యక్షుడు జింగ్ కార్యదర్శి శ్రీ కైలాసపతి మిశ్రా, మోతిహారీ జిల్లా జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ హరికృష్ణశర్మను కూడా పోలీసులు అరెస్టుచేశారు.

(శ్రీ) అడ్వాణీ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— శ్రీ బాజ్‌పాయ్‌ని అరెస్టుచేయడం "ఉన్మాద చర్య" అని జనసంఘ్ అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అడ్వాణీ విమర్శించారు.

లోకం తీరు

"రాత్రిగాని, పగలుగాని ఎప్పుడు ఇన్‌కంటాక్సు అధికారులు వచ్చినా శోకాలు పెడుతూ, అంతా అయిపోయింది. మీరు అయిదు నిమిషాలు ఆలస్యంగా వచ్చారు అని గోలపెట్టు."

నిర్ణీత కార్యక్రమం ప్రకారం విశాఖ ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం: ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం విశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగేవిధంగా చూడవలసిందిగా 16 మంది సభ్యులుగల ఆంధ్రప్రదేశ్ రిజిస్టేటర్ల ప్రతినిధివర్గం నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని విజ్ఞప్తి చేసింది.

శ్రీ రాజ రామారావు నాయకత్వాన గల ఈ ప్రతినిధివర్గంలో, రాష్ట్రంలోని ప్రభుత్వరంగం సంస్థల వ్యవహారాలు పరిశీలించేందుకు ఏర్పడిన కమిటీ సభ్యులున్నారు.

నాగార్జునసాగర్ కాల్వల పనులు అత్వరగా పూర్తిచేయడానికి వీలుగా రాష్ట్రానికి అదనపు చేర్పులో మరి 110 కోట్ల రూపాయలు సమకూరు చేయవలసిందిగా కూడా కమిటీ ప్రధానిని అభ్యర్థించింది.

రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయను కలుసుకుని, విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ గురించి చర్చించడం జరిగింది.

ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం కొనసాగుతుందని శ్రీ మాలవీయ హామీ ఇచ్చినట్టు శ్రీ రామారావు చెప్పారు. ఫ్యాక్టరీ ప్రతిపాదనను వ్యతిరేకించే సమస్య లేదని కూడా అయన హామీ ఇచ్చినట్టు శ్రీ రాజ రామారావు పేర్కొనింది.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం విషయంలో ప్రజలలోగల ఆందోళనను కొనగించడానికి వీలుగా, ఫ్యాక్టరీ పనులు లక్ష్యయుక్తంగా కొనసాగించాలని కూడా కమిటీ కేంద్ర మంత్రిని కోరింది. ప్రజల సమస్యను పునఃపరిశీలించాలని కూడా విజ్ఞప్తి చేసింది.

11 మంది పోర్చుగీసు సైనికుల వధ

అంగోలా గెరిలా దాడులలో

లిస్బన్, సెప్టెంబర్ 24— అంగోలాలో గత శుక్రవారంనాడు జరిగిన గెరిల్లాదాడిలో 11 మంది పోర్చుగీసు సైనికులు మరణించినట్టు పోర్చుగీసు వార్తాసంస్థ ఎ. ఎన్. ఐ. నిన్న తెలియజేసింది.

కాగ్లిబా—అంగోలా హైవేపై జరిగిన తాడాడిలో అంగోలా జాతీయ విమోచన ఫ్రంట్ గెరిల్లాలు పాల్గొన్నట్టు సైనిక ప్రతినిధి చెప్పారని వార్తాసంస్థ పేర్కొన్నది.

ఒక పోర్చుగీసు సైనికుడు తప్పిపోయినట్టు మాత్రం ఇచ్చినట్టు వార్తా సంస్థ తెలియచేసింది.

ప్రిన్సిపాల్స్‌లేని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— ప్రిన్సిపాల్ పదవులకు ప్రమోషన్‌కు అర్హులైన జూనియర్ లెక్చరర్ల సీనియారిటీ జాబితాను తయారుచేయడంలో ప్రభుత్వం ఆలస్యం చేస్తున్నందున, రాష్ట్రంలోని జూనియర్ కళాశాలలలో 25 శాతానికిపైగా కళాశాలలు ప్రిన్సిపాల్స్ లేకుండా పనిచేస్తున్నాయి.

ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుల సంఘ అధ్యక్షుడు శ్రీ టి. లోకేశ్వరరావు నిన్న ఇక్కడ చేసిన ఒక ప్రకటనలో ఈ విషయం తెలియజేశారు.

మొన్న ఇక్కడ జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో తమ అసంతృప్తిని వ్యక్తంచేశారు.

ఈజిప్టు ప్రెసిడెంట్ అన్వర్‌సాదత్ 23 వ తేదీ రాత్రి కయిరోలో బ్రిటిష్ రక్షణ శాఖ ఉపమంత్రి యాంథర్సన్‌ను కలుసుకున్నట్టు పశ్చిమాసియా వార్తా సంస్థ తెలియచేసింది.

ముడిపెట్రోల్ ధరల తగ్గింపు జరగబోదు : "ఒపెక్" ప్రధాన కార్యదర్శి స్పష్టీకరణ

వియన్నా, సెప్టెంబరు 24— క్రూడాయిల్ ధరలు తగ్గించడం జరగబోదని పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్) ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రెహమాన్ ఖాన్ నేడిక్కడ చెప్పారు.

అమెరికన్ వాయుకుల విజ్ఞప్తి సమస్య [illegible] తగ్గించడం [illegible] జరుగుతుందా [illegible] ప్రశ్నించగా, "అలా అని నేను [illegible] లేదు" అని ఖాన్ బదులు చెప్పారు.

ప్రపంచంలో ప్రస్తుతం ఏర్పడిన కల్లోలానికి చేయి దాటిపోయిన కామని కూడా ఆయన అన్నారు. ఈ పరిస్థితిని మా మీద నేయడానికి అమెరికన్లు ప్రయత్నించడం. తమను బాధ్యులను చేయడాన్ని కూడా మేము గుర్తించడం ఉపయుక్తమని ఆయన అన్నారు.

ప్రపంచంలోని క్రూడాయిల్‌లో 85 శాతం ఉత్పత్తి చేసే ఒపెక్‌లోని 12 సభ్య దేశాలు కడచిన 12 నెలలలో క్రూడాయిల్ ధరలను నాలుగింతలు పెంచాయి. బారల్‌కు 8.74 డాలర్ల వంతున అక్టోబరు రెండవ తేదీ నుంచి తిరిగి పెంచాలని ఈ నెల ప్రారంభంలో నిశ్చయించారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ధ్వంసం చేసేందుకు కాక, తమ కొనుగోలు శక్తిని దృష్టిలో ఉంచుకునేందుకు మాత్రమే ధరల పెంచివేయడం జరిగిందనీ, అయినా ఇప్పటికీ ఆర్థిక వ్యవస్థలో కాస్త ఇంకా దాడవుతూనే వున్నాయని ఖాన్ అన్నారు. క్రూడాయిల్ ధరలు ఇంతగా పెంచినప్పటికీ పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన పశ్చిమ దేశాలతో పోలిస్తే ఒపెక్ దేశాల జీవన ప్రమాణం ఇంకా తక్కువగానే వున్నదని ఆయన తెలియజేశారు.

చిలీలో గూఢచారి చర్యలకు 80 లక్షల డాలర్లు

సి ఐ ఎ. కు ఇచ్చినట్టు విలియం కోల్బీ వెల్లడి

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—చిలీలో 1970 నుంచి 73 వరకు గూఢచారి కార్యకలాపాలు జరిపే నిమిత్తం అమెరికా ప్రభుత్వం సి. ఐ.ఎ. కి 80 లక్షల డాలర్లనుపైగా ఇచ్చినట్టు సి.ఐ.ఎ.చీఫ్ విలియంకోల్బీ చెప్పారు.

అమెరికా కాంగ్రెస్ అత్యంత రహస్య సమావేశంలో కోల్బీ ఈ ప్రకటన చేసినట్టు ఎ. పి. ఎన్. వార్తాసంస్థ తెలిపింది. చిలీలో ప్రజాప్రభుత్వాన్ని కూలద్రోయడమే ఈ చర్యలప్రధానఉద్దేశ్యమని ఆయనచెప్పారు.

పాప్యులర్ యూనిటీ పార్టీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికి సి. ఐ. ఎ. ఏజంట్లు 1969—70 లోనే పది లక్షల డాలర్లు ఖర్చు చేశారు.

ఇండియా, పోర్చుగల్ వధ్య దౌత్య సంబంధాలు

తిరిగి ఏర్పడే అవకాశం

న్యూయార్క్, సెప్టెంబరు 24—సమితి సర్వసభ్య సమావేశం సందర్భంలో జరిగిన చర్చల ఫలితంగా, ఇండియా, పోర్చుగల్‌లు తిరిగి దౌత్య సంబంధాలు ఏర్పరచుకోనున్నట్టు నిన్న ఇక్కడ అభిజ్ఞ వర్గాలు తెలియజేశాయి.

1961లో గోవా పైకి ఇండియా సైన్యాన్ని నడిపినప్పుడు, పోర్చుగల్ ఇండియాతో సంబంధాలు తెంచుకొన్నది.

పోర్చుగల్ విదేశాంగ మంత్రి మారియో సోర్స్, ఇండియా విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ప్రస్తుతం ఇక్కడే వున్నారు.

ప్రపంచ రాజ్యాలకు పోర్చుగల్ విదేశాంగ మంత్రి విజ్ఞప్తి

పోర్చుగీస్ విదేశాంగ మంత్రి మారియో సోర్స్ రాత్రి సమితి సర్వసభ్య సమావేశంలో ప్రసంగిస్తూ, ఎట్టి మనహాయింపులు లేకుండా "కొత్త పోర్చుగల్"ను ఆదరించవలసిందిగా ప్రపంచ రాజ్యాలను అభ్యర్థించారు. సాలజార్ హయాంలో పరిపాలనను విదేశాంగ విధానాన్ని ఆయన ఖండించారు. ఆయన ప్రసంగానికి సభ్యులు సుదీర్ఘ హర్షధ్వానాలు చేశారు.

జపాన్ ప్రధాని తనకా కెయిరోలో నాలుగు రోజులు పర్యటించడానికి 23 వ తేదీన అటావా వచ్చారు.

గుజరాత్‌లో మరి 14 మంది స్మగ్లర్ల అరెస్టు: అధికారుల దాడుల తీవ్రత

అహ్మదాబాద్, సెప్టెంబరు 24— గుజరాత్ పోలీసులు నిన్న రాష్ట్రవ్యాప్తంగా దాడులు జరిపి, ప్రముఖ స్మగ్లర్ వరదాభాయ్ బబియా సోదరులు ఇద్దరితోసహా మొత్తం 14 మంది స్మగ్లర్లను ఆంతరంగిక భద్రతా చట్టంక్రింద అరెస్టు చేశారు.

అహ్మదాబాద్‌లో నలుగురిని, సూరత్‌లో ఎనిమిది మందిని అరెస్టు చేయడంలో, ఇప్పటికి రాష్ట్రంలో అరెస్టయిన స్మగ్లర్ల సంఖ్య 25 దాటింది.

నిన్న అరెస్టయిన వారిలో కొందరికి స్మగ్లింగ్ వ్యాపారంలో పరోక్షంగా సంబంధాలున్నట్టు తెలిసింది. అహ్మదాబాద్‌లో అరెస్టయిన వారిలో ఒకడైన రమణ్‌లాల్ బక్సీ సమీపాన వివాహం నిన్ననే జరుగవలసింది. వివాహాన్ని వాయిదా వేసినట్టు అతను పత్రికలలో ప్రకటనలు చేశాడు.

బొంబాయి కస్టమ్స్ కలెక్టరేట్ పరిధిలో గల వంద కిలోమీటర్ల కోస్తా తీరంలో వచ్చే నెలనాటికి వంద మంది స్మగ్లర్లు, వారి ఏజంట్లను అరెస్ట్ చేయగలమని "ఎకనామిక్ టైమ్స్" ఏజన్సీ అధికారులు అన్నారు.

గుజరాత్ సరిహద్దులో గల దహోద్ నుంచి మహారాష్ట్రలోని కొలాబా జిల్లాలో గల మురుడ్-జంజీరా కోస్తా తీరం వరకు స్మగ్లింగ్ వ్యాపారానికి నిలయమని అధికార వర్గాలు చెప్పాయి. ఈ ప్రాంతంలో కనీసం 50 స్మగ్లింగ్ ముఠాలు పని చేస్తున్నాయని వారు తెలిపారు.

కొద్ది సంవత్సరాల క్రితం ప్రముఖ అంతర్జాతీయ స్మగ్లర్ దేసీయల్ వాల్కాట్ తన విమానాన్ని మురుడ్—జంజీరా ప్రాంతంలోనే దించాడు.

యూసుఫ్ పటేల్ ఆచూకీ తెలియని స్థితి

అంతరంగిక భద్రతా చట్టంక్రింద గత బుధవారం అరెస్టు వారంట్ జారీఅయిన యూసుఫ్ పటేల్ గత రాత్రివరకు పట్టుబడలేదు.

ఇది ఇలా వుండగా ప్రస్తుతం డిటెన్షన్‌లో వున్న ప్రముఖ స్మగ్లర్ సుకుర్ నారన్ బబియా ఆరోగ్య పరిస్థితి నిన్న కూడా విషమంగానే వుంది.

మానవతాకారుణ్య దృష్ట్యా, బబియాపై గల డిటెన్షన్ ఉత్తర్వును ఉపసంహరించాలని బబియా న్యాయవాది, వైద్యులు నిన్న పత్రికా గోష్ఠిలో ప్రభుత్వాన్ని కోరారు.

రెండు తైవాన్ నౌకల నిర్బంధం

కస్టమ్స్ అధికారులు గతవారం రెండు తైవాన్ నౌకలను పట్టుకుని కోటి రూపాయల విలువైన వస్తువులు స్వాధీనం చేసుకున్నారు. ఆ నౌకల రేట్లను, ప్రధాన అధికారులను అరెస్ట్ చేసి, తర్వాత బెయిల్‌పై విడుదల చేశారు.

ఢిల్లీలో 35 పురాతన విగ్రహాల పట్టివేత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— ఇక్కడి సర్దార్ పటేల్ మార్గ్‌లోని అప్పర్ రిడ్జ్ రోడ్డులో ఒక దొంగ రవాణాదారు నుంచి 35 అత్యంత ప్రాచీనమైన, విలువ గల విగ్రహాలను పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ 60వేలరూపాయలకుపైగా వుంటుంది.

పురావస్తు శాఖ నిపుణుల సహాయంతో ఢిల్లీ పోలీసులు ఈ విగ్రహాల విలువను అంచనా చేశారు. ఈ విగ్రహాలలో కొన్ని క్రీస్తుపూర్వం మూడు, నాలుగు శతాబ్దాల నాటివని, మరి కొన్ని పదకొండవ శతాబ్దం నాటివని తెలుస్తున్నది.

పోలీసులు కేసు చర్యలు చేపట్టారు.

కోట్టాయంలో బంగారం స్మగ్గరు అరెస్టు

కొట్టాయం, సెప్టెంబరు 24—పోలీసులు నేడు పి. ఎం. థామస్ అనే ప్రముఖ దొంగ బంగారం వర్తకుని అరెస్టుచేశారు. థామస్ వయస్సు 27 ఏళ్ళు. అతనిని తిరువంద్రం పంపించారు.

వద్రాసులో ముగ్గురి అరెస్టు

మద్రాసు, సెప్టెంబర్ 24—స్మగ్లింగ్ వస్తువుల వ్యాపారంచేసే ముగ్గురిని నగర పోలీసులు నేడు ఆంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులపై నేటి తెల్లవారు ఝామున వీరు అరెస్టులు జరిగినట్టు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

స్మగ్లర్లకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ప్రారంభమైన దాడులలో తమిళనాడులో అరెస్టులు జేయడం ఇదే ప్రథమం.

అరెస్టయినవారు: జేకే రాజ్, టి. ఎస్. శ్రీనివాసు, అమర్‌హరక్‌చంద్.

ఆసుపత్రిలో నిక్సన్

లాంగ్‌బీచ్ (కాలిఫోర్నియా), సెప్టెంబర్ 24—కాలిలో కర్కటపు గడ్డలకు చికిత్సం చేయించుకునేందుకు అమెరికా మాజీ అధ్యక్షుడు రిచర్డ్ నిక్సన్ నిన్న ఇక్కడి మెమోరియల్ హాస్పిటల్ మెడికల్ సెంటర్‌లో చేరారు. అయన కాలిలో ఇక్కడకు వచ్చారు.

కారునుంచి దిగి ఆక్కడకుచేరిన వారికి అభివాదం చేసుకుపోతూ, ఇద్దరు వ్యక్తులు తోడుగా కొన్ని అడుగులు నడిచి ఆసుపత్రిలోకి వెళ్ళినట్టు చూచినవారు చెప్పారు.

నిక్సన్ కార్యక్రమ "పాట" కూడా ఆసుపత్రిలోకి వెళ్ళింది. ఆయన వుండే గదిని ప్రత్యేకించి రక్షక దళం కాపలా కాస్తున్నది.

నిక్సన్ ఆహారం, తదితర వివరాలు విడుదల కార్యనిర్వాహకవర్గం అనుమతి నిచ్చినట్టు అధికారులు తెలిపారు. ఆయన ఇక్కడ మూడురోజులు ఉంటారని అనుకుంటున్నారు.

అసెంబ్లీ స్పీకర్ పదవికి శ్రీ రంగారెడ్డి రాజీనామా

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24— రాష్ట్ర శాసనసభ స్పీకర్ పదవికి శ్రీ పిడమర్తి రంగారెడ్డి నేడు రాజీనామా చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మంత్రివర్గంలో స్థానం లభించనందుకు ప్రస్తుత పదవికి ఆయన రాజీనామా చేశారు.

శ్రీ రంగారెడ్డి తమ రాజీనామా పత్రాన్ని నేడు డిప్యూటీ స్పీకర్ శ్రీ సయీద్ రహమాన్-ఆలీకి అందచేశారు. ఆ సమయంలో శాసనసభ్యులు [illegible] శ్రీ నవత్రి వెంకట సుబ్బయ్య హాజరై ఆక్కడే వున్నారు.

తమ పదవీకాలంలో చేపట్టిన కార్యాలయ ఉద్యోగులకు, తదితరులకు శ్రీ రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపి, వారినుంచి వీడ్కోలు తీసుకున్నారు.

స్పీకర్ పదవిపై ఊహాగానాలు

మధ్యాలు నుంచి "ఆంధ్రజ్యోతి" పత్రికకు ఇలా వ్రాస్తున్నాను :

శ్రీ పిడమర్తి రంగారెడ్డికి ఆర్థిక శాఖ ఇవ్వనందువల్ల తెలుస్తున్నది. స్పీకర్ పదవిని అలంకరిస్తున్నవారిలో శ్రీ కాజ రామనాథం, మాజీ మంత్రులు శ్రీ అనుగాని భగవంతరావు, శ్రీమతి జయప్రద వున్నారని కూడా తెలుస్తున్నది.

ఢిల్లీలో అక్టోబరు రెండున ప్రదర్శన

వాయిదా వేయడ పట్ల శ్రీ జార్జి ఫెర్నాండెజ్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— ఆరవ ఆసియా షూటింగ్ చాంపియన్‌షిప్పుల ప్రదర్శన అక్టోబరు రెండవ తేదీన ప్రభావి నిమిత్తం ఇక్కడ ఎదురు జరపవలసివున్న నిరసన ప్రదర్శన వాయిదా వేయడంపట్ల సోషలిస్టు పార్టీ చైర్మన్ శ్రీ జార్జి ఫెర్నాండెజ్ నేడు ఆగ్రహం ప్రకటించారు.

అక్టోబరు రెండవతేదీ ప్రదర్శనను ప్రజలు నిరసనలు తెలపవలసిందని పార్టీ కార్యకర్తలకు ఆయన కోరారు.

లోధ్ర నిర్మూలనకు కట్టుబడి, ఆరోజున ఆందోళన జరుపుతున్న నిరసన ప్రదర్శనకు ఆటంకం కలిగించేందుకు పెద్ద పెద్ద ప్రదర్శనలు జరుపవలసిందనీ అన్నుపడుతోంది. కార్మిక సంఘాలు, యువజన సంఘాలను కూడా ఆయన కోరారు.

కాంగ్రెసు కార్యకర్తలకు నగర సంఘర్షణ సమితి హెచ్చరిక

అక్టోబరు రెండవతేదీన శాంతియుతంగా జరిపే దీక్షలకు పిలుపునిచ్చినందుకు ఇందిరా బ్రిగేడ్‌కు చెందిన కార్యకర్తలను కమ్యూనిస్టు పార్టీకి ఢిల్లీ నగర సంఘర్షణ సమితి నిన్న హెచ్చరించింది.

అసెంబ్లీని రద్దు చేయాలని, మంత్రివర్గాన్ని తొలగించాలని కోరుతూ నిన్న నేరేడి యువకులు, విద్యార్థులు దాలిక్కతో సహా పార్లమెంట్ వద్ద ప్రదర్శన జరిపారు.

హైదరాబాద్, సెప్టెంబరు 24—రాష్ట్ర సూచికలు, గ్రంథాలయాల శాఖ మంత్రి డాక్టర్ సి.హెచ్. విద్యాసాగరరావు వచ్చే 28 వ తేదీన ఖమ్మం జిల్లాలో పర్యటించి 10 వ తేదీన రాజధానికి తిరిగి వస్తారు.

అంధ్రలో బీహార్ తరహా ఉద్యమం

విశాఖలో మాజీ మంత్రి శ్రీ తిమ్మారెడ్డి హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విశాఖపట్నం, సెప్టెంబరు 24— బీహార్‌లో శ్రీ జయప్రకాశ్ నారాయణ్ జయప్రదమవుతున్న ఉద్యమం మాదిరిగా త్వరలో ఆంధ్రప్రదేశ్‌లో కూడా రాగలదని మాజీ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ పత్రికా గోష్ఠిలో హెచ్చరించారు. అన్నారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా విఫలమైందని, అవినీతి పెరిగిపోయిందని అయన ఆరోపించారు.

కాంగ్రెస్-పి పి.ఐ. పార్టీ అవినీతిపరుల పని ప్రజా వ్యతిరేకమైనదని శ్రీ రెడ్డి అన్నారు. దేశంలో 80 శాతం ప్రజలను విస్మరించి, 20 శాతంగల రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులను అతిగా చూడడం దారుణమన్నారు.

రాష్ట్రంలో ఎన్నికల విధానాన్ని అయన ప్రస్తావిస్తూ, ఎన్నికల కార్యక్రమాలు అవినీతి జరుగుతోందని, రైతుల ప్రయోజనాలు చేకూరలేదని పేర్కొనింది.

కేంద్రమంత్రి దీదీ యాదవ్‌పరిచయం, "డిహాండ్" చేయడమే అయన శ్రీ వెంగళరావు ప్రభుత్వానికి సలహా ఇస్తారు. నాగార్జున సాగర్‌పట్ల కేంద్రం దృష్టి నిలపడం లేదని శ్రీ రెడ్డి విమర్శించారు.

చేనేత పన్నాల రిబేటు చెల్లింపు 35 లక్షలు

త్వరలో విడుదల : ముఖ్యమంత్రి హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 24—ఎపెక్స్ సొసైటీలకు, ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు గత మార్చి 31వ తేదీ నాటికి ఇవ్వవలసిన రిబేటు బకాయిలను రద్దు చేయడానికి త్వరలో 35 లక్షల రూపాయలు విడుదల చేస్తామని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు హామీ యిచ్చారు.

శ్రీ ప్రగడ కోటయ్య నాయకత్వాన అయనను కలుసుకున్న ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక కాంగ్రెసు ప్రతినిధులకు ముఖ్యమంత్రి ఈ హామీ యిచ్చారు.

ప్రాథమిక సొసైటీలలో నిల్వవున్న వస్త్రాలలో కొంత భాగాన్ని కొనుగోలు చేయడానికి విలువగా విజయవాడ, హైదరాబాద్‌లలోని ఎపెక్స్ చేనేత సహకార సంస్థలకు 30 లక్షల రూపాయలు మంజూరు చేస్తామనికూడా ముఖ్యమంత్రి వాగ్దానం చేశారు.

విజయవాడలోని ఎపెక్సు సొసైటీ వద్ద 150 లక్షల, హైదరాబాద్ ఎపెక్సు సొసైటీ వద్ద 80 లక్షల రూపాయల విలువగల వస్త్రాలు నిల్వ వున్నాయని ఆ ప్రతినిధి వర్గం ముఖ్యమంత్రికి తెలియజేసింది.

ప్రాథమిక సొసైటీల వద్ద ఇంతటి పెద్దమొత్తం నిల్వ వున్నట్టు, సహకార సంస్థల మధ్యలో వున్న వారి పరిస్థితి మరింత అధ్వాన్నంగా వుందని, వారివద్ద పది కోట్ల రూపాయలకు పైగా సరుకు నిల్వ వుందని ఆ ప్రతినిధివర్గం తెలియజేసింది.

మెయినుద్దౌలా గోల్డ్‌కప్

హైదరాబాద్, సెప్టెంబర్ 24— రాత్రంతా వర్షంపడిన కారణంగా అయిదవ రోజు ఆట జరగకపోవడంవల్ల మెయినుద్దౌలా గోల్డ్‌కప్ ఇన్విటేషన్ క్రికెట్ టోర్నమెంట్‌లో స్టేట్ బ్యాంకు జట్టు, యు—హోమ్ × జట్టులను సంయుక్త విజేతలుగా నే డిక్కడ ప్రకటించారు.

గొప్ప తగ్గింపు ధరలు
చాలా కొత్త రకములు వచ్చివున్నవి
దసరా పండుగ సందర్భమున తే. 25-9-74 నుండి తే. 25-10-74 వరకు మా షో రూములో అన్ని రకముల వస్త్రములపై రూపాయికి 10 పైసలుండి 40 పైసల వరకు రిబేటు ఇవ్వబడును.
ఆరణి, ధర్మవరం, పంగనూరు, బనారసి, కాంచీపురం పట్టుచీరలు.
టెరీన్/కాటన్ సూటింగులు షర్టింగులు, నైలెక్సు, జపాన్ జార్జెట్, ప్రింటెడ్ మరియు ఎంబ్రాయిడరీ చీరలు, పులిచాయిలు, హాఫ్‌వాయిలు చీరలు, చేనేత వస్త్రములు, లిబర్టీ రెడీమేడ్ చుడీదార్లు, బనియనులు వగైరా అన్ని రకముల వస్త్రములు దొరుకును.
ఫోన్ నెం. 6322
మాజేటి రామమోహనరావు,
మెయిన్ బజారు — విజయవాడ—1
ధరలు ఆకాశాన్నంటుతున్న ఈ తరుణములో మీకు కావలసిన వస్త్రములు రిబేటులో కొని పొదుపు చేయండి.

పి.జి.కోర్సులకై ఉస్మానియా యూనివర్శిటీకి 45 లక్షలు

తెలంగాణా అభివృద్ధి సంఘం సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24— తెలంగాణా ప్రాంతంలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు, టెక్నికల్ కోర్సులు ప్రారంభించేందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయానికి 45 లక్షల రూపాయలు కేటాయించాలని రాష్ట్ర ప్లానింగ్, డెవలప్‌మెంట్ బోర్డుకు ఉప కమిటీ సిఫారసు చేసిందని తెలంగాణా ప్లానింగ్, డెవలప్‌మెంట్‌బోర్డు చైర్మన్ శ్రీ సి. జగన్నాథరావు నే డిక్కడ ప్రకటించారు.

రెండు పర్యాయాలు సమావేశమై, ఈ కమిటీ తెలంగాణాలోని అన్ని జిల్లాలలోని వెనుకబడిన ప్రాంతాలకు నిధుల కేటాయింపును ఖరారు చేసిందని, ఉస్మానియా యూనివర్శిటీ కోర్సుల ప్రకారం ఆ ప్రాంతంలో టెక్నికల్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్ కోర్సులలో అదనపు విద్యాసౌకర్యాలకోసం నిధులను కేటాయించే విషయాన్ని అంగీకరించిందని శ్రీ జగన్నాథరావు ఒక ఇంటర్వ్యూలో తెలియచేశారు.

రాష్ట్ర రాజధాని కాకుండా మిగిలిన హైదరాబాద్ జిల్లా లోని వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధిచేసే పథకాలను ఈ సంవత్సరం ఆరంభమవుతానికిగాను 45 లక్షల 12 లక్షలు కేటాయించడానికి కమిటీ సిఫారసు చేసిందని అయన చెప్పారు.

ఆ పథకాలను పూర్తిచేయడానికి హైదరాబాద్ జిల్లా కలెక్టర్ సిద్ధంచేసిన 89 లక్షల 82 వేల రూపాయల అంచనాలను రెండేండ్ల కాలంలో అందచేయడం జరుగుతుందని అయన చెప్పారు.

గ్రామీణ విద్యుదీకరణ పథకం కింద 29 లక్షల రూపాయల మేరకు అంచనాలు సిద్ధంచేయడం జరిగిందని, అందులో ఈ ఏడు 12 లక్షలు, 1975-76 లో 17 లక్షలు కేటాయించడం జరుగుతుందని అయన పేర్కొన్నారు.

లోకసభ సమావేశాలు

నవంబర్ 11నుంచి ప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— లోకసభ సమావేశాలు నవంబర్ 11 వ తేదీ సోమవారంనుంచి ప్రారంభం అవుతాయి.

ఈ సమావేశం డిసెంబర్ 20 వ తేదీన ముగిసే అవకాశాలు వున్నాయనిలోకసభ సెక్రటేరియట్ నేడు విడుదల చేసిన ప్రకటనద్వారా తెలుస్తున్నది.

బుధ గ్రహంపై పెద్ద బిలం

వసదెనా, సెప్టెంబరు 24— బుధ గ్రహం జనించిన తొలి రోజులలోనే, వేగంగా దూసుకువచ్చిన గుర్తుతెలియని ఒక వస్తువు ఢీకొనడంవల్ల 1280 కిలోమీటర్ల బిలం ఏర్పడినట్టు మారినర్-10 అంతరిక్ష నౌక పంపిన చిత్రాలవల్ల సూచితమవుతున్నది.

మారినర్ తన రెండవ యాత్రలో బుధగ్రహానికి చెందిన 500 చిత్రాలను భూమికి ప్రసారం చేసింది. జెట్ ప్రొపల్షన్ లేబొరేటరీ శాస్త్రజ్ఞులు వీటిని పరిశీలించిన తదుపరి ఈ విషయం చెప్పారు.

350 కోట్ల సంవత్సరాలక్రితం బుధగ్రహాన్ని ఢీకొన్న ఈ అజ్ఞాత వస్తువు ఏమై వుంటుందో తాను వూహించి చెప్పజాలనని ఈ చిత్రాలను అధ్యయనం చేస్తున్న ఖగోళ శాస్త్రవేత్త డాక్టర్ డోనాల్డ్ గార్డ్ చెప్పారు.

అయితే, ఇది సూర్యమండలం వెలుపలనుంచి వచ్చినదయితే 48 కిలోమీటర్లు, ఈలోపలనుంచి వచ్చివున్నట్లయితే 96 నుంచి 192 కిలోమీటర్ల చుట్టుకొలత వున్న వస్తువు అయివుంటుందని అయన వి

1974 సెప్టెంబర్ 25 బుధవారం	1974 సెప్టెంబర్ 26 గురువారం
శ్రీ అనంద నామ సంవత్సర నిజ భా. భద్ర మాసము శుక్లపక్షం: ఉ॥ 6-38 పర్యంతం: మ॥ 3-25 నుంచి 5-10 వరకు	శ్రీ అనంద నామ సంవత్సర నిజ భా. భద్ర మాసము: ఉ॥ 6-07 ఉత్తరాషాఢ: ఉ॥8-50 పర్యంతం: మ॥ 1-24 నుంచి 3-10 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

పెట్రోలియం ధరలు

ప్రెసిడెంట్ ఫోర్డ్ మొన్న పెట్రోలియం ఉత్పత్తి దేశాలను చేసిన హెచ్చరిక అగ్రహంతో కూడినదిగా ధ్వనిస్తున్నా, అది పూర్తిగా నిర్హేతుకమని చెప్పడానికి వీలులేదు. పెట్రోలియం ధరలను ఉత్పత్తిదేశాలు తగించని పక్షంలో నిజంగానే ప్రపంచంలో తీవ్ర పరిణామాలు తప్పకపోవచ్చు.

నాన్-కమ్యూనిస్టు ప్రపంచంలో మూడింట రెండువంతుల పెట్రోలియం పశ్చిమాసియా దేశాలనుంచే వస్తున్నది. ఒక ఏడాదిలో ఈ దేశాలు తమ పెట్రోలియం ధరలను మూడింతలకు పైగా పెంచివేశాయి. వాటి పెట్రోలియంపై ఆధారపడిన పశ్చిమయూరప్, జపాన్ వంటి అభివృద్ధి చెందిన దేశాలలోనే కాక, మరి పెక్కు వర్ధమానదేశాలలో కూడా ఆర్థిక వ్యవస్థలు ఈ ధరల పెరుగుదలతో తారుమారై పోయాయి. పశ్చిమాసియాదేశాలు పెట్రోలియం విక్రయం నుంచి అపారమైన లాభాలు పొందుతున్నాయి. వాటి ధన నిధులతో మొత్తం ప్రపంచంలోనే ద్రవ్యోల్బణం ఎపరీతస్థాయికి చేరుతున్నది.

పెట్రోలియం ధరలు అమితంగా పెరిగినప్పుడు ఎంత సంపన్న దేశాలైనా ఆ ధరలను ఎంతోకాలం భరించలేవు. విధిగా కొనుగోలును తగ్గించుకోవలసివస్తుంది. ఇందువల్ల పెట్రోలియం ధరలు న్యాయంగా తగ్గాలి. కాని, ధరలు తగ్గిపోకుండా నిలబెట్టడానికి అవసరమైతే పెట్రోలియం ఉత్పత్తినే తగ్గించడానికి పశ్చిమాసియాదేశాలు సిద్ధంగా వున్నాయి. ఇందువల్ల ఇటు అధికధరలను, అటు సరకు కొరతను ఏకకాలంలో ప్రపంచం అనుభవించవలసి రావచ్చు. ఇది అయాదేశాల ఆర్థిక, పారిశ్రామిక వ్యవస్థలను దెబ్బతీయక తప్పదు. దీని ఫలితాన్ని ఆ దేశాలే కాక మొత్తం ప్రపంచమే అనుభవించవలసి రావచ్చు.

పెట్రోలియం ధరలను తగ్గించవలసిన అవసరం కనబడుతుండగా ఇటీవల వియన్నాలో సమావేశమైన ఉత్పత్తిదేశాలు పరోక్షంగా ధరల పెరుగుదలకు దోహదంచేసే నిర్ణయాలను గైకొన్నాయి. కాగా ప్రెసిడెంట్ ఫోర్డ్ మొన్న చేసిన హెచ్చరిక వాటిపై ఏ మాత్రం పనిచేయలేదు. పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ ప్రధాన కార్యదర్శి ధరలను ఏ మాత్రం తగ్గించే అవకాశం లేదని, ఇందువల్ల కలిగే దుష్ఫలితాలకు తమ బాధ్యత ఏమీ లేదని స్పష్టం చేశాడు. కనుక పెట్రోలియం అధికధరలకు తలఒగ్గి, తదనుగుణంగా వ్యవహరించడంకంటె ఇప్పటిలో గత్యంతరం లేదనే అనిపిస్తుంది.

పెట్రోలియం అధికధరలతో అభివృద్ధి చెందిన దేశాలే తలకిందులై పోతుండగా, ఇండియా వంటి పేదదేశాల విషయం చెప్పనక్కరలేదు. ఇండియా క్రూడాయిల్ అవసరాలు ఏటేటా పెరుగుతున్నాయి. ఏటా రెండున్నరకోట్ల టన్నులైనా అవసరమని అంచనా. ఇప్పుడు దేశంలో 70లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అవుతున్నది. మనకు కావలసిన మేరకు దిగుమతి చేసుకోవడం ఎలాగూ సాధ్యంకాదు. ఇప్పుడు మామూలుగా దిగుమతి చేసుకునే మొత్తంలో కూడా కోత ఎదిరించుకోవలసి వస్తున్నది.

ఈ సమస్యకు రెండే పరిష్కారమార్గాలు. దేశంలోనే ఉత్పత్తిని గణనీయంగా పెంచడానికి తీవ్ర కృషి జరగాలి. దీనితోపాటు పెట్రోలియం ఉత్పత్తి దేశాలకు మన ఎగుమతులను బాగా అభివృద్ధి చేసుకోవాలి. ఏమైనా ఈ సమస్య మరి పాల కాలంపాటు మన ఆర్థిక వ్యవస్థను హానికరంగా కొనసాగడం తప్పదనే అనిపిస్తుంది.

అఖిలభారత జనసంఘ కార్యదర్శి ప్రకటన

వారణాసి, సెప్టెంబరు 24— ఆక్టోబరు రెండవ తేదీనుంచి ప్రారంభమయ్యే ప్రస్తుత ఉద్యమం మాతవ పక్షపాతి కిసాన్ ప్రభుత్వం, అనెంట్లు రాయసాగడం లక్ష్యంగలదని అఖిలభారత జనసంఘ కార్యదర్శి శ్రీ నానాజీ దేశ్‌ముఖ్ నిన్నరాత్రి ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చెప్పారు.

బీహార్ నాయకత్వంలో త్వరలో మార్పులు

ఢిల్లీలో రాజకీయవర్గాల భావన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 23— బీహార్ నాయకత్వంలో త్వరలో మార్పులు సంభవమని ఇక్కడ రాజకీయ వర్గంలో బలమైన అభిప్రాయాలు వినవస్తున్నాయి.

ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ కేంద్ర హోమ్ శాఖ మంత్రి శ్రీ దీక్షిత్‌ను కలుసుకొన్నారు. తత్ఫలితంగా దాదాపు 90 నిమిషాలసేపు చర్చలు జరిపారు. ముఖ్యమంత్రి శ్రీగఫూర్‌స్థానంలోముఖ్యమంత్రిగా నియమితులు కాగల అవకాశాలు హెచ్చుగా వున్నాయని చెప్పబడే బీహార్ అసెంబ్లీ స్పీకర్ శ్రీ హరినాథ్‌మిశ్రా ప్రధానితో చర్చలు జరిపారు.

కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఉన్నత స్థాయి ప్రతినిధివర్గం నేడు ప్రధానిని కలుసుకొని బీహార్ మంత్రివర్గాన్ని పునర్వ్యవస్థీకరించాలని కోరింది. ఉర్దూపత్రిక శ్రీ జయప్రకాశ్‌నారాయణ్ ఉద్యమాన్ని ఎదుర్కొనడానికి మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అవసరమని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధివర్గం కోరింది. పరోక్షంగా గఫూర్ ఉద్వాసనకు కమ్యూనిస్టుపార్టీ కోరినట్టు చెప్పబడుతుంది.

బీహార్ ముఖ్యమంత్రి శ్రీ గఫూర్ ప్రధానితో కూడా చర్చలు జరిపారు.

శ్రీ మిశ్రా కలకత్తా రెండు రోజులుగా ఇక్కడ వున్నారు. అయన శ్రీ జగ్‌జీవన్‌రామ్, ఇతర కేంద్ర నాయకులను కూడా కలుసుకొన్నారు.

శ్రీ జయప్రకాశ్ ఉద్యమం తరువాత రాష్ట్ర ప్రభుత్వం దాదాపు స్తంభించిపోయింది. ఈ పరిస్థితి దాదాపు ఆరునెలలుగా వుంది.

దానికితోడు కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో అధిక సంఖ్యాకులు పార్టీ నాయకత్వంలో మార్పును కోరుకున్నారు.

ఒకప్పుడు శ్రీ గఫూర్‌ను గట్టిగా సమర్థించిన బీహార్ కాంగ్రెసుఅధ్యక్షులు శ్రీసీతారామ్ కేసరి ఇప్పుడు ముఖ్యమంత్రిలో పరిశీలించడం లేదు. అంతే కాకుండా పార్టీపరిపాలన వ్యక్తిగత సంబంధాలు మామూలుగానే వున్నాయని అంటున్నారు.

ఒక దొంతలు వారపత్రికలో శ్రీ కేసరిని అవమాన పాలుచేసే వార్త పడినప్పటి నుంచి ఈ పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో అవార్త పడిందని శ్రీ కేసరి అభిప్రాయ పడుతున్నారు.

శ్రీ గఫూర్‌కి మెజారిటీ వున్నదా అని పత్రికావిలేకరులు శ్రీ కేసరిని ప్రశ్నించగా మెజారిటీ వున్నది లేనిదీ చూడడం తన పనికాదని, అధిష్ఠానవర్గం పని అని అన్నారు. పార్టీ కార్యక్రమం అమలు జరపడమే తన విధి అని అన్నారు. పార్టీ కార్యక్రమం అమలు జరిగినదా అని ప్రశ్నించగా పాక్షికంగా అని జవాబు చెప్పారు.

తన వ్యక్తిగత విశ్వాసాలు పార్టీ విధానాల విషయంలో అవరోధం కాబోవని అన్నారు.

వచ్చే నెల రెండవ తేదీ తరువాత ఉద్యమం తీవ్రంగాలవనే వార్తలపై అధిష్ఠానవర్గం కొంత ఆందోళన చెందుతున్నది.

ప్రస్తుత ఉద్యమం నీళ్ళు కారిపోయినదనే అభిప్రాయం కూడా వుంది.

అక్టోబర్ రెండవ తేదీ తరువాత పరిస్థితి చూసి, నాయకత్వం విషయంలో నిర్ణయం గైకొనవచ్చుననే భావన కూడా కన్పిస్తున్నది.

యలమంచిలి తాలూకాలో దుర్భిక్షం

విశాఖపట్నం, సెప్టెంబరు 24 — యలమంచిలి తాలూకాలోని 12 వేల హెక్టార్ల మెరాజీ పొలాలలోను, 1200 హెక్టార్లలో మెట్టం వాట్లు పడినట్లు సమితి అధ్యక్షులు శ్రీ వి. సూర్యనారాయణ నిన్న ఇక్కడ చెప్పారు.

జిల్లా కలెక్టరుకు ఆయన ఒక వినతి పత్రం సమర్పిస్తూ, సమితిలో దుర్భిక్షం సంభవించడం పరిపాటిగా ఇది ఆరవ సారి యనని అయన తెలియజేశారు.

సమితిలోని కొన్ని గ్రామాలను సందర్శించిన జిల్లా కలెక్టరు ప్రస్తుత పరిస్థితిని అధిగమించేందుకు తక్షణ సేవ అవసరమ యోగ్య మైట్టపందులు వేయవలసిందిగా రైతులకు సూచించారు.

ఇందిరా గాంధి ఎన్నిక వివాదం

జనసంఘ్ అధ్యక్షుని సాక్ష్యం

అలహాబాద్, సెప్టెంబర్ 23— రాయ్‌బరేల్లి నియోజకవర్గం నుంచి శ్రీమతి ఇందిరాగాంధి లోకసభకు ఎన్నిక కావడాన్ని సవాలుచేస్తూ శ్రీ రాజనారాయణ్ పెట్టిన ఎన్నికల వివాదానికి సంబంధించి జనసంఘం అధ్యక్షుడు శ్రీ ఎల్. కె. అద్వానీని నేడు అలహాబాద్ హైకోర్టులో విచారించారు.

లోకసభకు రద్దుచేయడం జరిగిన కొద్ది రోజులలో లోకసభకు రాయ్‌బరేల్లినుంచి తిరిగి పోటీచేయడానికి శ్రీమతి గాంధి కోరుకున్నట్టు ఒక ఇంగ్లీషు దినపత్రికలో ప్రచురించారని, విలేకరుల సమావేశంలో శ్రీమతి గాంధి చేసిన ఒక ప్రకటన ఈ వార్తకు ఆధారమని శ్రీ అద్వానీ తమ సాక్ష్యంలో చెప్పారన్నారు. ఆ దినపత్రిక కాపీని సాక్షి కోర్టుకు సమర్పించారు.

సెనెటర్ కెనెడి ప్రెసిడెంట్ పదవికి పోటీచేయరట

బోస్టన్, సెప్టెంబర్ 23— కెనెడి కుటుంబంలో చివరికి మిగిలిన ఎడ్వర్డ్ కెనెడి తాను 1976 లో అమెరికా ప్రెసిడెంట్ పదవికి పోటీచేయబోవడం లేదని ప్రకటించారు.

సెనెటర్ కెనెడి ఒక ప్రకటన చేస్తూ, వ్యక్తిగత, కుటుంబ కారణాలవలన ఈ నిర్ణయం గైకొన్నట్టు తెలిపారు.

వర్ధమానదేశాలకు ఆహారం. వ్యవసాయావసరాల సప్లయి

సంపన్న దేశాలకు శ్రీ సుబ్రహ్మణ్యం విజ్ఞప్తి

రోమ్, సెప్టెంబర్ 24— వర్ధమాన దేశాలలో ఉత్పాదకత లోనాటున్న కోట్లాది ప్రజలను రక్షించే నిమిత్తం, రానున్న ప్రపంచ ఆహార సమస్యలో ఆహారం, వ్యవసాయ పరికరాల సప్లయికి తగు పరిమాణంలో వాగ్దానాలు చేయాలని సంపన్న దేశాలు, పెట్రోలియం ఉత్పత్తి చేసే దేశాలకు భారత వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నిన్న విజ్ఞప్తి చేశారు.

అరకి తడిసిన ప్రకృతి బాధలను తట్టుకునేందుకు అవసరమైన కృషికి, వనరులు సమకూర్చుకోవడానికి 20వ శతాబ్దంలో మానవునికి లభిస్తున్న తుది అవకాశం ప్రపంచ ఆహార సమస్య మాత్రమేనని అయన అన్నారు.

ఆహార, వ్యవసాయ సంస్థ ప్రాంతీయ సమస్యలు శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ, ప్రపంచ ఆహార సమస్య త్రివిధ లక్ష్యాలైన ఆహారోత్పత్తి అభివృద్ధి, కనీస స్థాయిలో ఆహారం లభించేటట్టుచేయడం, అత్యవసర ఆహార సహాయం పథకాలను సాధించడానికి అవసరమైన వనరులు గైకొనేందుకు అసియా దేశాల వ్యవసాయ మంత్రుల సమావేశం జరగాలని ప్రతిపాదించారు.

అభివృద్ధి పథకాలు, సాంకేతిక విజ్ఞానాన్ని వినియోగించుకోవలో అసియన్ రైతు అనుభవమున్న ప్రజలు తొలగిపోయిందనీ, అయితే అతనికి సహాయం చేయడానికి మనం సిద్ధంగా వున్నామనీ అన్నారు సుబ్రహ్మణ్యం ప్రస్తావించారు.

ఐక్యరాజ్యసమితి 'అభివృద్ధి దశాబ్దాలను' ప్రస్తావించి, ఇలాంటి దశాబ్దాలలో, వర్ధమాన దేశాలలో దారిద్ర్యం, నిరుద్యోగిత లేమి పరింత తీవ్రమయ్యాయని అయన వ్యక్తం చేశారు. వర్షక వాణిజ్యాలు పేద దేశాలకు నష్టదాయకంగానే పరిణమించాయని. వ్యవసాయ సమస్యలు జరగాలన్న లక్ష్యం రాగితాలుమీదనే పుండీపోయిందని అయన విమర్శించారు.

అసియా ప్రాంతంలో వ్యవసాయాభివృద్ధి సమస్యలను ప్రస్తావించి, వ్యవసాయోత్పత్తికి ఆటంకాలను తొలగించేందుకు అభివృద్ధి పథకాలకు అవసరమైన ఆర్థిక ప్రాధాన్యం ఇవ్వాలని అయన సూచించారు. తుఫానులు, వరదలు, దుర్భిక్షం ఆహారోత్పత్తిలో స్థిరత్వం లేకుండా చేస్తున్నాయనీ, ఈ ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేందుకు పంటల పద్ధతి చూచుకోవలసి అయన సలహా ఇచ్చారు.

ఈ ప్రాంతంలో వరి ప్రధాన పంటగా వున్నందున, అధికశాతంమంది వంగతాలు ఎండువల్ల వ్యాప్తి చెందుతే పరిశీలన జరపాలని అయన కోరారు.

రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో వడ్డీవ్యాపారంపై సర్వే: ఆదాయపుపన్ను శాఖ కమిషనర్ వెలడి

హైదరాబాద్, సెప్టెంబర్ 23— ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యంగా కృష్ణా, గోదావరి డెల్టాలలో వడ్డీ వ్యాపారంపై ఆదాయపు పన్ను అధికారులు సర్వే జరుపుతున్నారని ఆదాయపు పన్ను శాఖ కమిషనర్ శ్రీ ఎం. డి. శర్మ తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ సంబంధ పన్నుద్వారా లభించేది కేవలం పన్నెండు కోట్ల రూపాయల కంటే కొద్దిగా ఎక్కువ వుంటుందని అయన చెప్పారు.

రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో వడ్డీ వ్యాపారంపై సర్వే ముగిసినప్పుడు రాష్ట్రం నుంచి తమ శాఖ ఆదాయం పెరగగలదని అభిప్రాయపడుతున్నట్టు అయన చెప్పారు.

హైదరాబాద్ చుట్టుప్రక్కల, తెలంగాణాలోని మిగిలిన ప్రాంతంలో వేలాది ఎకరాలలో వేసిన ద్రాక్షతోటల ఆదాయం గురించికూడా ఆదాయపు పన్నుశాఖ అధికారులు సర్వేలు జరిపారని అయన తెలియచేశారు.

పెద్ద మొత్తాలలో నష్టపరిహారాలు చెల్లించడంద్వారా ఇంటనగరాలలో, విశాఖపట్టణంలో ప్రభుత్వం వేలాది ఎకరాలను స్వాధీనం చేసుకున్న సందర్భాలలో నష్టపరిహారం చెల్లించిన కేసులను కూడా సర్వే చేయడం జరిగింది.

వ్యాపార సంస్థలు, ఇండస్ట్రియల్ ఎస్టేట్లు, మొదలైనవాటి విషయంలో కూడా దర్యాప్తులు త్వరలో పూర్తికాగలవన్న ఆశాభావాన్ని అయన వెలిబుచ్చారు.

ఇండియాపై మరొక పర్యాయం దాడికి చైనా సన్నాహాలు

శ్రీ శశిభూషణ్ హెచ్చరిక

అహ్మదాబాద్, సెప్టెంబర్ 23— సరిహద్దులలో చైనా దారి నిర్మాణ మిలిటరీ దళాలను సమీకరించడం చూస్తుంటే చైనా మరొకసారి కారణదేశంపై దాడి జరపడానికి ఎన్నో అవకాశాలు వున్నాయని పార్లమెంటు సభ్యుడు శ్రీ శశిభూషణ్ నేడిక్కడ చెప్పారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అయన, ఇండియాకు వ్యతిరేకంగా చైనా సిద్ధం అవుతున్నదని, ఇండియా లొంగుగడులు, పెట్రోలు పైపులైను ప్రాంతాలలో చైనా గూఢచారి దళం చొచ్చుకొని పోయిందని పేర్కొన్నారు.

ఆసియా ఖండంలో అధిపత్యం చైనా కోరుకున్నదని. అగ్నేయాసియా దేశాలలో దానివలనబడి ప్రజలుబడుతున్నదని శ్రీ శశిభూషణ్ చెప్పారు. చైనీయుల సామ్రాజ్యవాద ధోరణులకు, చైనా పరుగుబడిని తగ్గించడానికి అసియా దేశాలు తమ అశలను ఇండియాపై పెట్టుకున్నారని అయన చెప్పారు.

దిగుమతి లైసెన్సుల కుంభకోణం

సి. బి. ఐ. చే పార్లమెంటు సభ్యులదర్యాప్తుప్రారంభం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— కొన్ని పుదుచ్చేరి సంస్థలకు దిగుమతి లైసెన్సులు జారీచేయవలసినదని సిఫారసు చేసే విషయంలో కేంద్ర దర్యాప్తు సంస్థ 21 మంది పార్లమెంటు సభ్యులను విచారిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఒక్క శ్రీ టల్ మోహన్‌రామ్ మినహా మిగిలిన అందరూ తమ సంతకాలు పోర్జరీ చేయబడినట్టు పేర్కొన్నారు. వాటిని ఎవరు పోర్జరీ చేసివుండవచ్చో అధారాలు సంపాదించేందుకు సి. బి. ఐ. (కేంద్ర దర్యాప్తు సంస్థ) వారిని ప్రశ్నిస్తున్నట్టు తెలుస్తున్నది.

వారిలో ఐదరు తమ సంతకం హిందీలో చేయబడివుండడం చూపించి, తాను పోస్టు గ్రాడ్యుయేట్‌ను అని, ఇంగ్లీషులో ప్రాసిన మెమొరాండంపై హిందీలో సంతకం చేయవలసిన ప్రశ్నే లేదని సి. బి. ఐ. అధికారులతో చెప్పారు.

ఆ సభ్యుడు ఒక రాగితంపై హిందీలో, ఇంగ్లీషులో యూపైకి పైగా 'సమాన' సంతకాలుచేసి, చేతి దస్తూరి నిపుణుల సమక్షంలో ఆ సంతకాలను పరీక్షించవలసిందని అధికారులను కోరాడు.

అవి తమ సంతకాలు కావని మాత్రమే సి. బి. ఐ. ఆ సభ్యులనుంచి తెలుసుకున్నదని. 'ఫారెన్సిక్' నిపుణుల సాయంతో సి. బి. ఐ. స్థూలంగా దర్యాప్తు జరపవలసిన కడమన పార్లమెంటు సమావేశంలో కొందరు ప్రతిపక్ష సభ్యులు పేర్కొనడం జరిగింది.

ఆ సంతకాలు గురించి సి. బి. ఐ. పూర్తిదర్యాప్తు జరుపుతుందని హోంమంత్రి శ్రీ దీక్షిత్ రాజ్యసభలో చెప్పారు.

సి. బి. ఐ. తన దర్యాప్తు సందర్భంలో అవసరం అయితే ఎవరైనా మంత్రికి ఇండులో సంబంధం వున్నదేమో అన్న అంశాన్నికూడా పరిశీలించగలదని శ్రీ దీక్షిత్ పేర్కొన్నారు.

ఈ మొత్తం వ్యవహారంపై సి. బి. ఐ. దర్యాప్తును సంబంధించిన శాస్త్రీయ వివరాలను పార్లమెంటు సమావేశంలో వెల్లడించడానికి ప్రభుత్వం శతవా కృషి చేస్తుందని శ్రీ దీక్షిత్ చెప్పారు. ఎవరైనా సభ్యులు తప్పు చేస్తే వారిలో వ్యవహరించవలసిన అవసరం వస్తే సభ హక్కులను శక్యాన్ని కోరడం జరుగగలదని అయన అన్నారు.

ఈ విషయంలో వాస్తవాలను తెలుసుకొనడానికి సి. బి. ఐ. పుదుచ్చేరిలోని పూర్వపు ప్రెంచి ప్రాంతాలలో సహా వివిధ ప్రదేశాలకు పార్టీలను పంపుతున్నట్టు కూడా తెలుస్తున్నది.

రాష్ట్ర మంత్రివర్గం విస్తరణ తీరు

శ్రీ పి. వి. నరసింహారావు వర్గంలో అసంతృప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24— పదిమంది కొత్త మంత్రులతో శ్రీ వెంగళరావు మంత్రివర్గం విస్తరణ మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు వర్గంలో అసంతృప్తిని రేకెత్తించింది.

శ్రీ నరసింహారావు పట్టుపడాడు అయిన శ్రీ చేతూరి శాస్త్రయ్య నేడు చేసిన ఒక ప్రకటనవల్ల ఈ విషయం స్పష్టమౌతున్నది.

శ్రీ శాస్త్రయ్య నేడొక పత్రికా ప్రకటన చేస్తూ, రాష్ట్ర సంక్షేమంకోసం, పార్టీలోని అన్ని వర్గాల సహకారంకోసం కృషిచేయగలనని ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సమయంలో చెప్పిన మాటకు కట్టుబడి వుండడంలో శ్రీ వెంగళరావు విఫలులయ్యారని పేర్కొన్నారు.

శ్రీ వెంగళరావు తన మంత్రివర్గం విస్తరించిన తీరును చూస్తే, అయన తన వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని, ఆ విధంగా ముఖ్యరాజకీయాలను అనుసరించారన్న అభిప్రాయం ప్రతివారికి కలుగుతుందని అయన అన్నారు.

ముఖ్యమంత్రి తన పార్టీలో సానుకూల వాతావరణాన్ని సృష్టించడానికి బదులుగా అయనకేవార మొత్తం పార్టీకే పెట్టరాజకీయ సమస్యలను తెచ్చిపెట్టిందని శ్రీ శాస్త్రయ్య పేర్కొన్నారు.

స్మగ్లింగ్ సావరంగా చాపతీవు దీవి

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 23— కచ్చతీవు దీవిని తూర్పు ప్రాంతంలో అక్రమరవాణా కార్యకలాపాలకు స్థావరంగా చేయడానికి గల అవకాశాలను గురించి అంతర్జాతీయ స్మగ్లర్లు దృష్టిసారిస్తున్నట్టు తెలుస్తున్నది.

ఇటీవలి కాలంలో కచ్చతీవులో స్మగ్లర్ల కార్యకలాపాలను గురించి వార్తలు అధికారవర్గాలకు అందినట్టు తెలుస్తున్నది. వాటి పరిణామాలను ఊహించుకోవలసి ఉన్నట్టు కనిపిస్తున్నారు.

అంతరగిక భద్రతా చట్టంపై హైకోర్టు తీర్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24— అంతరంగిక భద్రతాచట్టం శిక్ష కావని, భవిష్యత్తులో డిటెన్యూలు చట్ట వ్యతిరేక చర్యలకు పూనుకోకుండా నిరోధించడానికి, ఇతరులు కూడా అటువంటి పనులు చేయకుండా భయపెట్టడానికి మాత్రమే ఈ చట్టం తయారుచేయబడిందని హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది.

నగరంలోని ఒక చౌరస్తాలో కీలకు శ్రీ కె. రాములు పెట్టుకున్న ఒక హోటెలిన్ కార్నర్ పిటిషన్‌ను డివిజన్ బెంచి విచారించింది.

నిర్వాహకుడు వస్తువుల సప్లయిలో అక్రమాలకు పాల్పడినట్టుగా ప్రవర్తిస్తున్నాడనే అరోపణపై ఆగస్టు 30 వ తేదీన అతనిని నిర్బంధంలోకి తీసుకున్నారు. అతని దురాక్రమణం పర్యవసానం చీఫ్ కేటరింగ్ అధికారి సెప్టెంబర్ రెండవ తేదీన సస్పెండ్ చేశారు.

న్యాయమూర్తులు శ్రీ చిన్నపరెడ్డి, శ్రీ టి. లక్ష్మయ్యలు ఈ డివిజన్ బెంచిలో వున్నారు.

రిపోర్టర్ కథ

కిరసనాయిలు, గ్యాసు కరువుగా వున్నాయి గదా. సూర్యరశ్మిని ఉపయోగించుకోరాదూ మీరు?

శ్రీ పడయార్ అంత్యక్రియలు

బెంగుళూరు, సెప్టెంబర్ 23—శ్రీ ఇందిరాగాంధీ ఆదేశాలమేరకు భారత కాయానికి నేటి సాయంత్రం హైదరాబాద్‌లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

రాష్ట్ర పోలీసులు ఉపయోగించిన అంత్యక్రియలు బాజా మహారాజా పేరైక కవిగా ప్రసిద్ధుడైన శ్రీ శ్రీరాంపత్తనుచిన్నహరాజపడయార్ తండ్రి చితికి చిత్తపుంటించారు.

ప్రధాని సంతాపం

బెంగుళూరు, సెప్టెంబర్ 23—శ్రీ ఇందిరాగాంధీ పడయార్ మహారాజుగారి మరణానికి తమకు గల సంతాపాన్ని తెలుపుతూ కర్ణాటక గవర్నర్‌కు పంపిన ఒక సందేశం పేర్కొన్నారు. ఒక శకం కోల్పోయిందని, పరిపాలకుడిని దేశం కోల్పోయిందని అమె అన్నారు.

అసియాక్రీడారంగంలో ఇండియా స్థానం

ప్రపంచ రోజులు దిగ్విజయంగా టెహరాన్‌లో నిర్వహించబడిన సప్తమ అసియా క్రీడోత్సవాలలో భారతీయ క్రీడాకారులు నాలుగు స్వర్ణ, పన్నెండు రజత, పన్నెండు కాంస్య పతకాలు సాధించారు. జపాన్ తన ప్రతిభను స్థానం తిరిగి సాధించింది. మొత్తం 611 పతకాలలో ఒక్క జపాన్ దేశం 177 పతకాలు, 76 బంగారు, 61 వెండి, 61 కాంస్య పతకాలు గెల్చుకొన్నది. ఆశించినట్టుగా, చైనా మంచి పోటీదారేదీ.ద్వితీయస్థానం అతిథేయ దేశం ఇరాన్‌కు. తృతీయ స్థానం చైనాకు వచ్చినది. మనదేశం ఏడవ స్థానం పొందింది. పాల్గొన్న 25 సభ్యదేశాలలో 19 దేశాలు మాత్రం పతకాలు గెలవగా, ఆరుదేశాలు ఏ విధమైన బహుమతులు గెలువలేదు.

హాకీలో మనకు ద్వితీయస్థానం లభించింది. పాకిస్థాన్ ప్రథమ బహుమతి గెల్చుకొన్నది. అరు దేశాలు పాల్గొన్న హాకీ పోటీలలో ఇండియా, పాకిస్థాన్‌లు చెరి నాలుగు పోటీలు ఓటమి లేకుండా విజయంపొంది సెప్టెంబరు 14న రెండు దేశాలు అడినవి. పోటీ 1-1 గోలులతో డ్రా అయింది. రెండు జట్లు "పెనాల్టి స్ట్రోక్" లతో గోల్సు చేసినవి.

మరుసటిరోజు ఆటలో పాకిస్థాన్ రెండు గోల్సు చేసి విజయం పొందింది. అన్నివిధాల మన జట్టుకన్నా పాకిస్థాన్ జట్టు బాగా ఆడింది. ఇంతవరకు అంతర్జాతీయ పోటీలలో మన దేశం పాకిస్థాన్‌తో 11 సార్లు డీకొన్నది. ఎనిమిది సార్లు పాకిస్థాన్‌కు విజయం లభించింది.

1928లో అమ్స్టర్‌డాం ఒలింపిక్‌లో మొదటిసారి ప్రపంచ హాకీ అధిపత్యం సాధించి, 30 ఏండ్ల వరకు అగ్రస్థానం నిలబెట్టుకుని. 1958 టోకియో అసియా క్రీడలలో ఓటమి పొంది. ఆ తర్వాత 1964 లో టోకియో ఒలింపిక్స్‌లో, 1966 బ్యాంకాక్ అసియా క్రీడోత్సవాలలో మాత్రం బంగారుపతకాలు గెలుచుకున్నాము. క్రితం ఒలింపిక్ ఆటలలో మొదటిసారిగా మూడవస్థానం సంపాదించి కాంస్య పతకం మాత్రం గెలవలేకపోయాము.

ఇరాన్ రాజధాని టెహరాన్‌లో అధిక ధన వ్యయ ప్రయాసలతో ఈ క్రీడల నిర్వహణకై ప్రత్యేకంగా నిర్మించిన ఆర్యమెహర్ స్టేడియంలో సెప్టెంబరు 1 న ఇరాన్‌షా సప్తమ అసియా క్రీడలు ప్రారంభించారు. 25 సభ్యదేశాలనుంచి మూడు వేల క్రీడాకారులు పాల్గొన్నారు. అదిలో భయపడినంతగా ఇబ్బందులే గెరిల్లాల వలన ప్రమాదం జరగలేదు. ఈ క్రీడలు దిగ్విజయంగా జరగడంలో అసియా క్రీడా సమాఖ్య అధినేత గోలాప్ రేజా పహలవి. నిర్వాహక సంఘ అధ్యక్షులు జనరల్ అలీ హజత్ కృషి ఎంతగానో కలదు.

మనదేశం తరపున ఫీల్డ్ హాకీ, ఫుట్‌బాల్, వాలీబాల్, వాటర్‌పోలో, ఎథ్లెటిక్స్, షటిల్ బ్యాడ్మింటన్, వెయిట్ లిఫ్టింగ్, బాక్సింగ్, సైక్లింగ్, షూటింగ్, టేబుల్ టెన్నిస్ జట్టులో 130 మంది క్రీడాకారులు, 38 మంది ప్రతినిధులు పాల్గొన్నారు. మన దేశానికి మొదట అన్నీ ఓటమిలే లభించాయి. మన వాలీబాల్, ఫుట్‌బాల్, వాటర్‌పోలో, సైక్లింగ్ జట్లు చిత్తుగా ఓడించబడినవి. మన దేశానికి ప్రథమ పతకం సంపాదించిన గౌరవం పార్లమెంటు సభ్యులు డాక్టర్ కర్ణిసింగ్‌కు దక్కింది. షూటింగ్‌లో మెండి పతకం గెలిచాడు. మొదటి బంగారు పతకం "డికాతన్"లో విజయసింగ్ చౌహాన్ గెలిచాడు.

మన దేశ క్రీడాకారులు శ్రీరామ్‌సింగ్ (800 మీ) 48.57 సెం. శివనాథ్‌సింగ్ (5000 మీ), విజయసింగ్ చౌహాన్ (డికాతన్) 7875 పాయింట్లు, టి. సి. మోహన్ (లాంగ్‌జంప్) 8.07 మీటర్లలో స్వర్ణపతకాలు గెలిచారు. వీరుకాక మహేంద్రసింగ్ గిల్ (రైఫిల్ జంప్), జహాంగీర్‌సింగ్ (షాట్‌పుట్) 4×400 రిలే పరుగు, శివనాథ్ సింగ్ (10,000 మీ), గురుబచన్‌సింగ్ (హామర్), ప్రవీణ్ టక్కర్ (డిస్కస్) డాక్టర్ కర్ణిసింగ్ (షూటింగ్) మోహన్‌సింగ్ లయిట్ (హెవీ వెయిట్) జోగిందర్ సింగ్ (మిడిల్ వెయిట్), హాకీలో వెండి; జగరాజ్‌సింగ్ (షాట్‌పుట్) లంబర్ సింగ్ (400 మీ హర్డిల్స్), షటిల్ బాడ్మింటన్, చంద్ర నారాయణ్ (ఫ్లై వెయిట్ బాక్సింగ్), మనిస్వామి వేణు (లయిట్ వెయిట్ బాక్సింగ్), డాక్టర్ కర్ణిసింగ్ (స్కీట్ షూటింగ్), సత్జిత్ (ఫ్లై వెయిట్-టన్నీ) సుబహ్‌సింగ్ (హెవీ వెయిట్-టన్నీ)లు కాంస్య పతకాలు గెలిచారు.

ఇప్పటి వరకు జరిగిన

శ్రీకాకుళంజిల్లాలో తీవ్రమైన దుర్భిక్షం

—సత్వర సహాయంకోసం విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబరు 24— కాసన సభ్యులు శ్రీ చల్లా లక్ష్మీనారాయణ ఈ కింది విధంగా తెలియచేశారు:

"శ్రీకాకుళం జిల్లాలో వర్షాభావం వలన ఈ సంవత్సరం తనివిని ఎరుగని దుర్భర జీవనం ఏర్పడినది.

జిల్లాలో వర్షాలు లేనికారణంగా అసలు వరినాట్లే వేయలేదు. వర్షాలు లేనికారణంగా సాగునీళ్లు, పంటధార నదులలో నీరు తానం దున కాల్వలు కూడా ఎండిపోయి వేసిన వరి నాట్లు చనిపోయాయి.

గ్రామాలలో రెండు, మూడు, ప్రజానీకం పరిస్థితి దయనీయంగా ఉన్నది. కొందరు గ్రామాలను విడిచిపెట్టి పనికొరకు వలస వెళ్ళిపోతున్నారు.

పశువులకు కూడా గ్రాసంలేక చనిపో తున్నాయి.

పేద, మధ్యతరగతి వారికి ధరలు అందుబాటులో లేక, కొనుగోలు శక్తిలేక దుర్భరమైన జీవితం గడుపుతున్నారు.

ఇంత దుర్భర పరిస్థితి ఏర్పడినా ప్రభుత్వం ప్రజానీకాన్ని ఆదుకోవడానికి ఇంత వరకు ఏకార్యక్రమాన్ని చేపట్టక పోవడం శోచనీయం.

తక్షణమే శ్రీకాకుళం జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి దీర్ఘకాలిక ఋణా లను మంజూరుచేసి రైతు, కూలీ, కార్మిక, ప్రజానీకానికి పనిదొరికించవలసిన గురు తరమైన బాధ్యత ప్రభుత్వానికి వున్నది."

పాతపట్నంసభలో

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

శ్రీకాకుళం, సెప్టెంబరు 24— ప్రభుత్వం తక్షణ తగినంతగా ఆహార ధాన్యాలు నిల్వ వున్నందున, పరిస్థితిని చూసి భీతి చెంద నక్కరలేదని కార్మిక మంత్రి శ్రీ బుక్కాపు లక్ష్మణదాసు పాతపట్నం అధికారుల, అనధికారుల సమావేశంలో చెప్పారు. దుర్భిక్షానికి లోనైన ప్రాంతాలను సందర్శించారు.

కార్మికులకు పని కల్పించేందుకు తగు పథకాలు రూపొందించవలసిందిగా సమితి అధ్యక్షుని, ఇంజనీర్లను మంత్రి కోరారు.

కొరతలేకుండా ఏర్పాటుచేసి, నిత్యావసర సరుకులు సరఫరా చేయాలని కోరుతూ సారవకోట సమితి అధ్యక్షుడు శ్రీ డి. సూర్యనారాయణరావు, సారవకోట గ్రామ సర్పంచ్ శ్రీ పి. జనార్దనరావు మంత్రికి వినతి పత్రం సమర్పించారు.

శ్రీకాకుళం జిల్లాలో తిరిగి నక్సలైట్లు

మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రకటన

విశాఖపట్నం, సెప్టెంబరు 24—ఇటీవలి మాసాలలో శ్రీకాకుళంజిల్లాలోని అడవులు, కొండల ప్రాంతాలలో నక్సలైట్ల సంచలనం కానవచ్చినట్టు కార్మికమంత్రి శ్రీ బి. లక్ష్మణదాసు మీడియా ప్రతినిధులకు తెలిపారు.

రాష్ట్రంలో నక్సలిజం తిరిగి తలెత్తడానికి దుర్భిక్ష పరిస్థితులు ఏర్పడి సహకరించకపోవడం, తిండిలేకపోవడం కారణాలని ఆయన చెప్పారు.

ఒక ప్రాంతంనుంచి మరో ప్రాంతానికి వెళ్ళడం, చిన్న చిన్న సమావేశాలు జరపడం వగైరా నక్సలైట్ల కార్యకలాపాలు ప్రస్తుతానికి పరిమితమై వున్నాయని ఆయన చెప్పారు.

నిన్న భారతీయ లోక్‌దళ్ నాయకుడు శ్రీ లచ్చన్నకూడా తిరిగి నక్సలైట్ ఉద్యమం ప్రారంభమైందని పత్రికా గోష్ఠిలో చెప్పారు.

సోంపేట తాలూకాలోని కొండలోగం గ్రామంలో అమాయకుడైన ఒక వ్యక్తిని చంపివేశారని. అయితే ఆ వార్త ప్రకటింపబడలేదని శ్రీ లచ్చన్న అన్నారు.

సెప్టెంబరు 12 వ తేదీన జరిగిన పరోక్ష సంఘటనలో నక్సలైట్ల దుస్తులతో చిన్న పైతులు సంచరించారని పైతులపైదాడి చేశారని ఆయన చెప్పారు.

దుర్భిక్ష ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చేపట్టాలని శ్రీ లక్ష్మణదాసు, శ్రీ లచ్చన్న హోమ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిజామాబాద్ జిల్లాకు 11.58 లక్షలు

షెడ్యూల్డ్ పథకం క్రింద కేటాయింపు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

నిజామాబాద్, సెప్టెంబరు 24-షెడ్యూల్డ్ పథకం క్రింద నిజామాబాద్‌జిల్లాకు 11.58 లక్షల రూపాయలు లభించనున్నట్టు జిల్లా కలెక్టరు శ్రీ బి. కె. వెంకయ్య "ఆంధ్రజ్యోతి" విలేకరికి చెప్పారు. ఎల్లారెడ్డి, మద్నూర్, తాలూకాలను వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తించడం జరిగిందని, పై మొత్తమును ఈ రెండు తాలూకాల అభివృద్ధికి ఖర్చుచేయగలమనికూడా ఆయన తెలిపారు.

1974-75 లో ప్రస్తుతం జిల్లాలోవున్న కట్టుగోత సహకార సంఘాలకు కోరుట్ల మరి 98 కొత్త సంఘాలను మంజూరు చేసినట్టు కూడా శ్రీ వెంకయ్య తెలిపారు.

ఇటీవల జరిగిన అధ్యాపక పాటలలో ప్రమోషన్లు గత ఏడాదికన్నా, తక్కువ 20 లక్షల రూపాయల అదనపు ఆదాయం లభించింది.

స్థానికంగావున్న "పట్నాల" జాబితానికి భద్రతేశకంగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని. కొంతమందిని అరెస్ట్ చేసినట్టు కూడా జిల్లా కలెక్టరు చెప్పారు.

నిజామాబాద్ జిల్లాలో ఇద్దరి అరెస్టు

ధాన్యం దొంగరవాణా చేస్తున్నారన్న ఆరోపణపై

హైదరాబాద్, సెప్టెంబరు 24— ఆంధ్రప్రదేశ్ — మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలోని హద్గాన్ సబ్‌జోన్‌లో 2.5 క్వింటాళ్ళ ధాన్యం మహారాష్ట్రకు దొంగ రవాణా చేస్తున్నారన్న ఆరోపణపై నిజామాబాద్ జిల్లా విభాగం అధికారులు మొన్న ఇద్దరిని అరెస్టు చేశారు.

ఆ ధాన్యాన్ని అందు గాడివలను స్వాధీనం చేసుకున్నట్టు నిన్న ఆ శాఖ విడుదల చేసిన పత్రికా ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

కర్నూలు జిల్లాలోని అళ్ళగడ్డపట్టణ 120 బస్తాల ఎరువులను దొంగరవాణా చేస్తున్నారని చెప్పి ఒక లారీని పట్టుకున్నారు. ఆ సరుకు యజమానిని, లారీడ్రైవరును అరెస్టుచేసి, లారీని, సరుకును స్వాధీనం చేసుకున్నారు.

నిజామాబాద్ జిల్లాలోని కామారెడ్డి పట్ట

కొత్తగా మంత్రివర్గంలో చేరుతున్న శ్రీ వి. పురుషోత్తమరెడ్డి, శ్రీ ఎస్. వెంకట్రామారెడ్డి, శ్రీ కె.వి. కేశవులు

ప్రకాశంజిల్లాలో ప్రతి గ్రామానికి చౌకడిపో

వచ్చేనెల ఒకటవ తేదీనుంచి ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఒంగోలు, సెప్టెంబరు 24— ప్రకాశం జిల్లాలో అన్ని గ్రామాలలోని భూమిలేని పేద వారికి వచ్చే నెలారంభంనుంచి బియ్యాన్ని చౌక డిపోల ద్వారా సరఫరా చేయనున్నట్టు కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్ తెలియచేశారు.

చౌక డిపోలను జనతా ప్రాతిపదికగా తీసుకొని ప్రతి వెయ్యిమంది జనాభావరకు గల గ్రామానికి ఒక చౌక డిపో, నలుగురు నేల మంది జనాభా మించిన గ్రామానికి రెండు చౌక డిపోలను నెలకొల్పనున్నట్టు ఆయన వెల్లడించారు.

వెయ్యిమంది జనాభా తగ్గిన గ్రామాన్ని దగ్గరలోవున్న గ్రామంతో కలుపుతారు.

ఇప్పటి కేంద్రాలుకాక పట్టణాలకు 13111 టన్నుల బియ్యాన్ని సరఫరాచేయనున్నట్టు కలెక్టరు వివరించారు.

అయిదెకరాలు లోపు పెట్టి భూములు కలవారిని కూడా భూమి లేనివారిగానే పరిగణించి లెక్కలను తయారుచేశారు.

జిల్లాలోని తొమ్మిది తాలూకాలకు, తాలూకా ముఖ్య కేంద్రాలకు గాక పల్లె ప్రాంతాలను తాలూకా వారీగా, ఈ కింది విధంగా కేటాయించారు.

ఒంగోలు తాలూకా గ్రామాలకు 190 టన్నులు, దీపాల వంద టన్నులు, అద్దంకి వంద టన్నులు, కనిగిరి 205 టన్నులు, కందుకూరు 218 టన్నులు, పొదిలి 114 టన్నులు, దర్శి 140 టన్నులు, మార్కాపురం 148 టన్నులు, గిద్దలూరు 160 టన్నులు.

జిల్లాకు ప్రస్తుతం రెండువేల టన్నుల బియ్యం సరఫరా అవుతున్నాయని, కోటా పెంచమనటకు ప్రభుత్వం వారిని కోరామని శ్రీ నారాయణన్ తెలిపారు.

ఇనికాక మిల్లర్ల నుంచి అదనంగా అయిదు వందల టన్నుల బియ్యాన్ని నేరరించి పట్టణంలోని "ఎ" తరగతి కార్డుదారులకు కూడా బియ్యాన్ని సరఫరా చేయగలమని జిల్లా కలెక్టరు వివరించారు.

నెల్లూరు జిల్లాలో వృద్ధురాలి హత్య

దుండగులే నగల అపహరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24—నెల్లూరు జిల్లా ఉస్మాన్ సాహెబ్ పేట గ్రామంలో గత 20వ తేదీన కావలి అనంతమ్మ అనే 65 సంవత్సరాల వృద్ధురాలిని చంపి 8,200 రూపాయల విలువగల బంగారు నగలు ఎవరో ఎత్తుకుపోయారని పోలీసు ప్రధాన కార్యాలయానికి నిన్న వర్తమానంఅందింది.

ఈ వృద్ధురాలు ఒకప్పుడు ఆ ఇంటిలో పుంటున్నది.

గత శుక్రవారంనాడు నిజామ్ విభాగం అధికారులు ఒక ప్రయివేట్ ఉద్యోగి, మరొక మిల్లును తనిఖీచేసి 588 క్వింటాళ్ళ ధాన్యం, 722 క్వింటాళ్ళ బియ్యం, 91 క్వింటాళ్ళ మాగలు ఓపిక సిబంధనలు ఉల్లంఘించిన నేరంపై స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు 2.10 లక్షల రూపాయలు వుంటుందని అంచనావేశారు.

తిరుమల కొండపైకి టూరిస్టు బస్సుల అనుమతి

దేవస్థానం రవాణా కార్మికుల వ్యతిరేకత

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 24— తిరుమల—తిరుపతి దేవస్థానం రవాణా కార్మికులు ఈ నెల 19 నుంచి కోర్కెల వారం జరుపుతున్నారు. తిరుమల కొండ మీదికి టూరిస్టు బస్సును అనుమతించాలన్న దేవస్థానం ధర్మకర్తల సంఘం నిర్ణయానికి నిరసనగా వీరు ఈ పర్యటనను చేస్తున్నారు.

తమ ఉపాధి అవకాశాలను ఈ నిర్ణయం దెబ్బ తీస్తుందని రవాణా కార్మికుల సంఘం కార్యదర్శి చెప్పారు. ఈ విధంగా టూరిస్టు బస్సులు కొండపైకి వెళ్ళడాన్ని తాము ప్రతిఘటిస్తామని ఆయన తెలిపారు. స్థానిక కాసనసభ్యుడు శ్రీ విజయభాస్కరరెడ్డి కార్మికులను కలుసుకొని సదస్సుపై రాజీకి రావలసిందిగా విజ్ఞప్తి చేశారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా జేబు దొంగతనాలు

బ్రహ్మోత్సవం సందర్భంగా కొండ మీద పెద్ద ఎత్తున దొంగతనాలు జరుగుతున్నట్టు పోలీసువర్గాల ద్వారా తెలిసింది. పెద్దఎత్తున జేబు దొంగతనాలను పట్టుకున్నట్టు పట్టణ డివిజనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ వానిదేవరెడ్డి చెప్పారు.

గత సంవత్సరం కళ్యాణోత్సవం సందర్భంగా జరిగిన దుర్ఘటనను దృష్టిలో వుంచుకొని, ఉత్సవంనుంచి భక్తులకు దేవాలయంవద్ద పర్వాలను డి.ఎస్.పి. వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తున్నారు.

శ్రీకాళహస్తి

గురువారం, సెప్టెంబరు 26

ప్రజామిత్ర

ఉ॥ 8-20 మున్నంగి ఆంజనేయులు: నాదస్వరం, మా॥ 12-05 వెంట్రై వైద్యనాథ భాగవతార్, 12-40 పుష్టికరమైన ఆహారం: జవాబులు: డాక్టరు టి.ఆర్.వి. రెడ్డి, 1-20 చిత్రతరంగిణి, సా॥ 7-00 ఎస్.మాధురి, 7-15 వచనసాయి కథిత కార్యక్రమం: పద్మినియా పాగాలు: నిర్మాణం: డాక్టరు ఎన్.సి. గోపాలాచారి, 7-45 యువవాణి, 9-15 వి.సి.బ్రహ్మాణ్యం అంగ్ల ప్రసంగం.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-40 సూర్యకిరణావళి: డాక్టరు బి. ఆర్. శాస్త్రి, 7-30 జిక్కి—విజయబహార్, పెద్దన—వసంత, మా॥ 12-05 కర్నాటక సంగీతం: పి. సత్యనారాయణ: బృందం, 7-15 పలు వంటల పరికరం: కె. ఆనంద రెడ్డితో పరిచయం, 7-45 చిత్రసీమ, 8-00 సమాధానాలే నిష్టూరం: మంత్రిగారి ప్రసంగం: అక్కిరాజు వాసుదేవరావు, 8-15 రాజలక్ష్మి రంగాచారి, 8-30 పంచ పట్టి ప్రణాళిక—కుటుంబ నియంత్రణ: ప్రసంగం: పి.వి. రత్నాకరుడు, 8-45 జానపద గేయాలు, 9-30 మాలపల్లి: కీర్తిశేషులు ఉన్నవ లక్ష్మీనారాయణ నవలకు రేడియో అనుసరణ: నిన్నటి.

హైదరాబాద్ బి

ఉ॥ 7-05 ఎస్.ఎస్. చక్రవర్తి, 8-10 చిత్రసీమ, 9-00 సిస్టర్ హుడ్‌పై కాస్ట్, మా॥ 2-50 ఉషా టాండన్, రోహాగాన్, బృందం కాంత మధుర్, సా॥ 5-30 ఎం. జయలక్ష్మి, 6-45 చిత్రసీమ, 6-40 అప్ టు డేట్ సర్వే, 7-05 సంజయ్ సర్వేనా: తల్లి, 8-15 మాడ్‌మెహతా, ఇంటర్ నారాయణ్, సుబ్రహ్మణ్యశర్మ.

మద్రాసు—ఎ

ఉ॥ 6-35 కీర్తనా గోవిందరావు, 7-25 పి. సుశీల, కె.పి. ఉదయభాను, టి.కె. రావు, 7-45 చిత్రగానం, 8-00 టి.ఆర్. జయశంకర్: నాదస్వరం వల్లపట్టి ఎ.ఆర్. సుబ్రహ్మణ్యం: డోలు, మా॥ 12-02 సి.లోకా కృష్ణమూర్తి, 12-50 ఎం.ఎం. మారియప్ప, ఎస్.సి. పార్థసారథి, 1-00 చిత్రగానం, 1-30 తిరుప్పావుయిరం ఎస్. షణ్ముగ సుందరం, మా॥ 5-10 రంగిమణి విజయరాఘవన్, 6-05 చిత్రగానం, 8-00 యక్షిణి రాజగోపాల్.

పర్లహుత కేసులో ముద్దాయిలవిడుదల

కర్నూలు జిల్లా అదనపు సెషన్స్ జడ్జి తీర్పు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, సెప్టెంబరు 24—పర్లహత్య కేసులో డి. సి. సుంకన్న, మరి ఇరువురిని విడుదలచేస్తూ కర్నూలు అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ నారాయణస్వామి తీర్పు చెప్పారు.

పర్లగ్రామ పంచాయితీ కార్యాలయం ముందు, చిన్న హనుమంతప్పపై 1971 జూలై 17వ తేదీన నిందితులు నాటుబాంబు విసిరారని ప్రాసిక్యూషన్ ఆరోపణ. సమీపంలో ఉన్న వ్యక్తి కాంగ్రెసుకు, సిందితుడు కమ్యూనిస్టు పార్టీకి చెందినవాడుగా చెప్పబడింది.

మృతుడు పిజీ కమ్యూనిస్టు అని. 1967 ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌లో చేరి, కాంగ్రెస్ అభ్యర్థిని సమర్థించాడని, దానిపై వీరిమధ్య కక్ష ఏర్పడిందని పేర్కొనబడింది. ఆ రోజు సాయంత్రం ఆరుగంటలయ్య బాంబు దెబ్బతిన్న హనుమంతరెడ్డి కర్నూలుకు అంబులెన్సుకి తరలించగా, తొమ్మిది గంటలకు అయన మరణించాడు.

మొత్తం నలుగురు ప్రత్యక్ష సాక్షులు కాగా, వీరిలో ఇద్దరు క్రింది కోర్టులో ఎదురు తిరిగారు. ఒకరి సాక్ష్యం జడ్జికి సంతృప్తి కలిగించలేదు.

16 మంది అరెస్టు

పెద్ద దొంగతనాలు చేశాడనే ఆరోపణపై, మూడు జిల్లాలకు చెందిన 16మంది పెద్దమనిషి గొల్లలను కోయిలకుంట్ల, పొట్టిపాడు, కలుగొట్ల గ్రామాలలో స్పెషల్ పోలీసులు బోయిన వారిలో అరెస్టుచేశారు. కేసులు రిజిస్టరు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పలాసాలో జీడిపప్పు ఫ్యాక్టరీల మూసివేత

15 వేల మందికి నిరుద్యోగం

విశాఖపట్నం, సెప్టెంబర్ 24 — ఇండియాలో జీడిపప్పు ఎగుమతి కేంద్రంలో పెద్దదైన పలాసాలోని 40 జీడిపప్పు ఫ్యాక్టరీలను మూసివేశారని. దీనివల్ల 15 వేల మంది కార్మికులు నిరుద్యోగులైనారని భారతీయ లోకదళ్ ఆంధ్ర శాఖ కన్వీనర్ శ్రీ జి. అప్పన్న నిన్న ఇక్కడ చెప్పారు.

పలాసాలో ప్రతివిటా 250 టన్నుల జీడిపప్పు ఉత్పత్తి అవుతుందని. వేతనాల క్రింద ప్రతి రోజు ఎనిమిది వేల రూపాయలు చెల్లిస్తారని ఆయన చెప్పారు.

ఇతర దేశాలనుంచి తీవ్రమైన పోటీ కారణంగా ఇండియా ఎగుమతి మార్కెట్ పడిపోయినట్టు కూడా ఆయన చెప్పారు.

మిసెస్ ఎ. వి. ఎన్. కాలేజీ విద్యార్థి సంఘం ఎన్నికలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 21—మిసెస్ ఎ. వి. ఎన్. కాలేజీ (సాయం తరగతులు) విద్యార్థి సంఘం అధ్యక్షురాలుగా కె. సత్యనారాయణ, ఉపాధ్యక్షురాలుగా శ్రీ ఎ. వి. నాయుడు, కార్యదర్శిగా శ్రీ పి. జగన్నాథరావులు ఎన్నికైనారు.

ప్రమోటీక్ ఆర్గనైజేషన్ అధ్యక్షులుగా శ్రీ పి.పి.రాజు, ఉపాధ్యక్షులుగా శ్రీ కె. త్రిపుర సుందరరావు, కార్యదర్శిగా శ్రీ ఎ.వి.బి.ఎస్. అనంద్ ఎన్నికైనారు.

దేశంలో పబ్లిక్‌రంగం పరిశ్రమల పురోగతి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— భారీ పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధీనంలో గల ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల ఉత్పత్తి విషయంలో కన్పిస్తున్న "అభివృద్ధికర ధోరణి" ఆగస్టులో మరింత ఆశావహంగా పుష్కలంగా అధికార సమీక్షనుబట్టి తెలుస్తున్నది.

ఆ నెలలో మొత్తం ఉత్పత్తి 9 బిలియన్ 42 కోట్ల రూపాయలు కాగా, లక్ష్యం 44 కోట్ల రూపాయలు. ఇది గత ఏడాది ఆగస్టులోకన్న 62 శాతం ఎక్కువన్నమాట. గతఏడాది ఆగస్టులో 26 కోట్ల రూపాయల విలువైన వస్తువుల ఉత్పత్తి జరిగింది.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి అయిదు నెలలలో 171 కోట్ల రూపాయల విలువైన వస్తువుల ఉత్పత్తి అయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో 115 కోట్ల విలువైన వస్తువుల ఉత్పత్తి జరిగింది.

ఈ ఏడాది ఆగస్టులో ఉత్పత్తి జులైలోకన్న 7 కోట్లు ఎక్కువ.

ప్రభుత్వరంగంలోని అన్ని యూనిట్లు అభివృద్ధి సాధించాయని సమీక్షలో పేర్కొన్నారు. ఈ అభివృద్ధిలో ఎక్కువ పాలుపంచుకున్నవి భారత హెవీ ఎలెక్ట్రికల్స్, హెచ్. ఎం. టి; బ్రైత్‌వైట్ సంస్థలు.

అవి ఆగస్టులో 21.97 కోట్ల విలువైన వస్తువులు ఉత్పత్తి చేశాయి. ఈ నాలుగు సంస్థలలో, బి.హెచ్.ఇ.ఎల్. లోని తిరుచ్చి, భోపాల్ యూనిట్లు తమ లక్ష్యాన్ని అధిగమించాయి. కాగా, హైదరాబాద్, హరిద్వార్‌యూనిట్లులక్ష్యానికి కొంచెం తక్కువలో వున్నాయి.

హెచ్.ఎం.టి.లో ట్రాక్టర్ల ఉత్పత్తి ఆగస్టు నెలలో పెరిగింది. 600 ట్రాక్టర్లు తయారు చేయవలసి వుండగా 656 తయారు చేశాడు.

బ్రైత్‌వైట్ కంపెనీలో వ్యాగన్ల ఉత్పత్తి పెరిగినప్పటికీ, తీవ్ర విద్యుత్ కొరత, యుగోస్లావాకియా దేశం అర్థిక ప్రభావం మొత్తం ఉత్పత్తిపై పడింది.

హెవీ ఇంజనీరింగ్ కార్పొరేషన్ కూడా నిశ్చలమైన అభివృద్ధి సాధించింది.

సంగ్రహ వార్తలు

పశ్చిమాసియాలో కిసింజర్ పర్యటన

వాషింగ్టన్, సెప్టెంబర్ 24—అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ పశ్చిమాసియా పర్యటన అక్టోబర్ తొమ్మిదవ తేదీన ప్రారంభమౌతుందని నిన్న ఇక్కడ అధికారులు చెప్పారు. అయన ఆరు రోజులు పర్యటిస్తారు.

అక్టోబర్ 21వ తేదీన మాస్కో పయనం

డాక్టర్ కిసింజర్ అక్టోబరు 21వ తేదీన బయలుదేరి వాషింగ్టన్ నుంచి మాస్కో వెడతారు. ఈ పర్యటనలోనే ఆయన ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఇరాన్‌లు సందర్శిస్తారని, రోమ్‌లో జరిగే ప్రపంచ ఆహార మహాసభకు కూడా హాజరు కానున్నారని అధికారయుతంగా ప్రకటించారు.

ఆఫ్ఘనిస్తాన్‌కు పాకిస్తాన్ క్షమాపణ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— తమ సైనిక హెలికాప్టరు అఫ్ఘనిస్తాను గగనతలాన్ని ఉల్లంఘించినందుకు అఫ్ఘనిస్తాన్‌కు పాకిస్తాన్ క్షమాపణ తెలియచేసినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

అన్నిరకాల అణుశక్తి పరీక్షలకు స్వస్తి

న్యూయార్క్, సెప్టెంబరు 24— అన్నిరకాల అణుశక్తి పరీక్షలను నిలిపివేయడానికి సమగ్రమైన చర్చలు జరిపేందుకు సిద్ధమని నిన్న జపాన్ విదేశాంగ మంత్రి తోషియోకిమురా విజ్ఞప్తి చేశారు. శాంతియుత ప్రయోజనాలకు కూడా అణుశక్తి పరీక్షలను అనుమతింపరాదని కోరారు.

చైనా-పాకిస్తాన్‌ల మైత్రి

కరాచీ, సెప్టెంబరు 24—రెండు దేశాల మధ్య శాంతి, సహృద్భావాలను పెంపొందించడానికి చైనా, పాకిస్తాన్‌లు కలసి పని చేయగలవని ప్రధాని భుట్టో నిన్న ఒక విందులో చెప్పారు.

10 వేల మంది మృతి

ఫెగుసిగాల్పా, సెప్టెంబరు 24—హోండురస్‌లో ఇటీవల సంభవించిన వెనుతుపాన్‌లో పది వేల మంది మరణించినట్టు ఆ తర్వాత అంచనాలలో వెల్లడైనది. ఈ తుపాను వల్ల దాదాపు 675 కోట్ల రూపాయల మేరకు నష్టం వాటిల్లినదని, దేశ చరిత్రలో కనీవిని ఎరుగని నష్టం సంభవించినదని విపణులు చెబుతున్నారు.

ఆర్థిక సంవత్సరంలో ఇండియా ఎగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2610 కోట్ల రూపాయల మేరకు ఎగుమతులు చేయాలన్నదే ఇండియా లక్ష్యమని కేంద్ర వాణిజ్య మంత్రి డి. పి. దబోలాయ్ నిన్న ఇక్కడ చెప్పారు.

గిడ్డంగి సంస్థ లాభాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— కేంద్ర గిడ్డంగి సంస్థకు 1973-74 లో 122.85 లక్షల రూపాయల మేరకు నికర లాభం వచ్చింది. ఈ లాభం వల్ల ప్రభుత్వంతోసహా వాటాదారులకు డివిడెండ్లు చెల్లించడానికి అవకాశం ఏర్పడినదని ఆ సంస్థ చైర్మన్ శ్రీ మొయిన్ నిన్న ఇక్కడ చెప్పారు.

గ్రీస్‌లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం రద్దు

ఏథెన్స్, సెప్టెంబర్ 24— గ్రీక్ కమ్యూనిస్టు పార్టీపై 38 ఏళ్ళుగావున్న నిషేధాన్ని గ్రీస్ కొత్త ప్రభుత్వం నిన్న తొలగించింది. త్వరలో జరగనున్న ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ పాల్గొనడానికి వీలుగా ప్రభుత్వం ఈ చర్య గైకొన్నది.

వర్ధీకృత ప్రకటనలు

ప్రకటన

"ఆయుర్వేద గోష్ఠి"

ఆయుర్వేద వైద్యులకు ఉపయుక్తకరమైన మాసపత్రిక. నాలు వందా రు. 5/- ఎడిటర్—"ఆయుర్వేద గోష్ఠి, తెనాలి—1.

కావలెను

ఆకర్షణీయమైన కమిషన్ పద్ధతిపై ప్రఖ్యాతి చెందిన టార్పాలిన్‌లకు అర్డర్లు బుక్ చేయడానికి ఏజెంట్లు కావలెను సంప్రతించండి M/s. Moody Brothers, Tank Bund Road, Bangalore — 9.

వైద్య విద్యార్థి పరీక్షలు

పై పరీక్షలు 1774 సంవత్సరం నాలుగవ నుండి తొమ్మిదివరకు జరుగును. దరఖాస్తు, నిబంధనలు రు. 2/— ఎం.ఓ. చేయాలి. సరిక్ష రుసుములు చెల్లించుటకు ఆఖరు తేదీ 5-10-74.

డా॥ పసుపులేటి కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శి. ఆంధ్రాయుర్వేద పరిషత్, విజయవాడ-3.

నోటీసు

ఆంధ్రజ్యోతి దినపత్రిక 11-1-74 తి 4 వ పేజీలో ప్రకటితమైన నోటీసులో 3 వ పేరాను ఈ క్రింది విధముగా సవరించి చదువుకొనవలసినదిగా కోరడమైనది.

1. (సం) జవంత్‌రావ్ జె. ఎన్. పాన్ బ్రోకరు. నాగలాపురం ప్రెసిడెంటు (ది చిత్తూరు డిస్ట్రిక్టు పాన్ బ్రోకర్సు అసోసియేషన్)
2. చాందూలాల్ జె. పాన్ బ్రోకర్, 8-381 సగరిపేట, శ్రీకాళహస్తి.

సెక్రటరీ (ది చిత్తూరు డిస్ట్రిక్టు పాన్ బ్రోకర్సు అసోసియేషన్)

రావలెను

మాంటిసోరి పద్ధతి కళాశాల విజయవాడ-10

1. ఇంగ్లీషు, 2. కామర్స్, ఎకనామిక్స్ 3. తెలుగు 4. హోం సైన్సులు, 5. జస్టు లిఖంలలో రెఫ్రషర్లు కావలెను.

కోరదగినవి:- ఇంటర్నెట్ లేదా హైయెండ్ క్లాస్ మాట్రిక్స్ డిగ్రీ.

దరఖాస్తులు చేరుటకు తేదీ:- 5-10-1974. దరఖాస్తు రాసేటప్పుడు రిజిస్ట్రేషనుకు మరియు జిల్లా విద్యాధికారి, కృష్ణా, మచిలీపట్టణం వారికి కూడా వంపాలి.

కరస్పాండెంట్ మాంటిసోరి విద్యా కళాశాల.

విజయవాడ

వరద నివారణ పథకాలు

విజయవాడ, సెప్టెంబరు 24— ఇటీవల ఇక్కడికి రెండు మైళ్ళ దూరంలో గల విజయపురి గ్రామంలో ఒక ఎలుగుబంటి ప్రవేశించి కొందరిని గాయపరిచింది. అంతటితో ప్రజలు తీవ్ర చెంది పీఠంలోనికి ఎవ్వరూ రాలేదు. తీవ్ర నాగ్రులు ప్రయివేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. గ్రామంలోని కొందరు ఎలుగుబంటి ఒక ఇంటిలోనికి ప్రవేశించడంవలని అలువుపేసి పైన కప్పు తీసి దీసి, ఎదురు కర్రకు విద్యుత్తు ప్రసరించే తీగలు అమర్చి, ఎలుగుబంటి రోజుకి తగిలే విధంగా పెట్టి దానిని చంపివేశారు.

విజయపురిలో ఎలుగుబంటి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

చిలకలూరిపేట, సెప్టెంబరు 24— ఇటీవల ఇక్కడికి రెండు మైళ్ళ దూరంలో గల విజయపురి గ్రామంలో ఒక ఎలుగుబంటి ప్రవేశించి కొందరిని గాయపరిచింది. అంతటితో ప్రజలు తీవ్ర చెంది పీఠంలోనికి ఎవ్వరూ రాలేదు. తీవ్ర

తిరుపతి

ఎపిసిఎస్ ఆర్థిక సహాయం

తిరుపతి, సెప్టెంబరు 24— ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక సహకార సంఘం (ఎపిసిఎస్) ఆధ్వర్యంలో నడుస్తున్న ఆరు పారిశ్రామిక సహకార సంఘాలకు ఆర్థిక సహాయం చేయడానికి ఆ సంఘం నిర్ణయించింది. ఈ సంఘాలు ఆర్థిక సహాయం కోసం ఎపిసిఎస్

దేశవ్యాప్తంగా రైతులనుంచి లెవీ సేకరణ ప్రతిపాదన

ప్రభుత్వం యోచిస్తున్నట్టు శ్రీ షిండే వెల్లడి

అహ్మదాబాద్, సెప్టెంబరు 24— దేశమంతటా ఈ ఏడాది ఖరీఫ్‌పంట దిగుబడి తగ్గే దృష్ట్యా, జాతీయ స్థాయిలో రైతుల నుంచి లెవీ సేకరణ జరిపే విషయం పరిశీలించవలసి వుంటుందని కేంద్ర ఆహార శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నిన్న ఇక్కడ చెప్పారు.

లెవీ సేకరణ విధానానికి సంబంధించి వారం రోజులలోగా నిర్ణయం తీసుకోనున్నట్టు కూడా ఆయన పత్రికా గోష్ఠిలో తెలిపారు.

ఖరీఫ్ పంటల పరిస్థితి ఎక్కువ ఆసంతృప్తికరంగా వుండదని శ్రీ షిండే పునరుద్ఘాటించారు. మూడు వారాల క్రితం వ్యవసాయ నివేదికల అంచనాలను బట్టి ఖరీఫ్ పంట ఉత్పత్తి 6.25 కోట్ల టన్నులు,అయితే గత మూడు వారాలుగా కురిసిన వర్షాలను బట్టి దిగుబడి విషయంలో కొంత మార్పు వుండవచ్చునని ఆయన సూచించారు.

ఖరీఫ్ పంట, అంచనా ప్రకారం వున్నప్పటికీ, ఈ ఏడాది దేశంలో అవసరాలకన్నా 50 లక్షల టన్నుల కొరత వుంటుందని ఆయన అన్నారు.

కచ్ జిల్లాలో పరిస్థితి అందోళనకరంగా వుందని ఆయన చెప్పారు. ఈ ఏడాది గుజరాత్‌లో వర్షాలు ఎన్నడూ లేనంతగా విపరీతమయ్యాయన్నారు. రాష్ట్రంలో సాధారణంగా కురవవలసిన వర్షంకన్న 72 శాతం అధికంగా కురిసిందని, ముఖ్యంగా సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాలలో 77 శాతం అధికంగా వర్షం కురిసిందని శ్రీ షిండే వివరించారు.

కచ్ జిల్లాలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయని, అక్కడ ప్రజలకు రేచీకటి వ్యాధి వస్తున్నట్టు పిర్యాదులు అందాయని, పశువులు చనిపోతున్నాయని శ్రీ షిండే తెలిపారు.

దుర్భిక్ష ప్రాంతాలలోని ప్రజలకు విటమిన్ టాబ్‌లెట్లు సరఫరా చేయడానికి కృషి చేస్తున్నామన్నారు.

'వెంటనే అసెంబ్లీ సమావేశం'

ప్రభుత్వానికి శాసన సభ్యుడు శ్రీ శ్రీరాములు విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 24— కృష్ణా నదీ జలాల వివాదం తీర్పుపై చర్చ జరపడానికి అసెంబ్లీ సమావేశ పరచాలని శాసనసభలోని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్స్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు నిన్న ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఇది పార్టీ సమస్యకాదని మొత్తం రాష్ట్ర ప్రయోజనాలు ఇమిడివున్నాయని ఆ ప్రకటనలో ఆయన తెలియజేశారు. ట్రిబ్యునల్ తీర్పును అంగీకరించడానికి సిద్ధమైన ముఖ్యమంత్రి దోరిజీని ఆయన విమర్శించారు.

కృష్ణా డెల్టాలోను, కె. సి. కెనాల్ కింద జరిగేషేడ్‌కు నీటి అవసరాన్ని ట్రిబ్యునల్ తక్కువ అంచనా వేసిందని శ్రీ శ్రీరాములు పిర్యాదు చేశారు. కృష్ణా డెల్టాకు 210 శతకోటి ఘనపుటడుగుల నీరు కావలసివుండగా ట్రిబ్యునల్ 181 శతకోటి ఘనపుటడుగులు కేటాయించినదని, కె. సి. కెనాల్ కింద 56 కావలసివుండగా 40 శతకోటి ఘనపుటడుగులు కేటాయించిందని ఆయన పేర్కొన్నారు.

కృష్ణానది కింద ప్రస్తుతం సాగులో వున్న 20 లక్షల ఎకరాలకు నీరు అందక పోయే ప్రమాదం వుందని ఆయన హెచ్చరించారు.

టీచర్ల సమస్యల పరిష్కారంలో వ్యక్తిగత శ్రద్ధ

విద్యాశాఖ కార్యదర్శి హామీ

హైదరాబాద్, సెప్టెంబర్ 24—రాష్ట్రంలో ఉపాధ్యాయ సర్వీసు పరిస్థితులను మెరుగుపరచాలని తాను కృతనిశ్చయంతో వున్నానని, ఉపాధ్యాయుల సమస్యలను తన వ్యక్తిగత శ్రద్ధతో పరిశీలించగలనని, పరిపాలనా సంబంధమైన జాప్యాలను నివారించగలనని విద్యా శాఖ కార్యదర్శి శ్రీ దిల్‌కుష్‌రామ్ నేడు వాగ్దానం చేశారు.

జూనియర్ కాలేజి టీచర్లకు ప్రత్యేకించి ప్రచురించిన హేండ్ బుక్‌ను శ్రీదిల్‌కుష్‌రామ్ ప్రభుత్వ అలియా జూనియర్ కాలేజీలో ఆవిష్కరించారు. పుస్తకం వెలువరించడంలో ప్రభుత్వ జూనియర్ కాలేజి టీచర్ల సంఘం చేసిన కృషిని ఆయన ప్రశంసించారు.

అధికార స్థాయిలో వ్యక్తిగత శ్రద్ధ వున్నపుడే, ప్రభుత్వం, ఉద్యోగులమధ్య సన్నిహిత సహకారం సాధ్యమని విద్యా శాఖ కార్యదర్శి అన్నారు.

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పబ్లిక్ రైత్రీం డైరెక్టర్ శ్రీ శాంసన్ రామకృష్ణయ్య ఉపాధ్యాయుల విద్యాభివృద్ధి కార్యక్రమాలను మెచ్చుకున్నారు.

దుంబనానికి పాల్పడితే పురుషునిదే నేరం

రోమ్, సెప్టెంబర్ 24—ఇటాలియన్ వీధిలో స్త్రీ పురుషులు బహిరంగంగా, ప్రపంచంతో సంబంధం లేకుండా ఒకరినొకరు చుంబించుకొంటే, నేరం పురుషునిదేనని రోమ్‌లో న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

కడచిన వారం ఒక రోజు రాత్రి రోమ్ నగరంలో ఒకచోట స్త్రీ పురుషులు ఇరువురు ఆవేశంలో చుంబనంలో నిమగ్నమైవుండగా వారిని పోలీసులు పట్టుకొన్నారు.

ఫలితంగా వారిరువురిని అయిదు రోజులు జైలులో వుంచారు. అయితే, శుక్రవారంనాడు న్యాయమూర్తి అలా తీర్పు చెప్పారు.

బహిరంగంగా దంపతులు అసభ్యతకు పాల్పడుతున్నట్టు పోలీసులకు ఒక వ్యక్తి ఫోను చేశాడు.

పోలీసులు అక్కడికి చేరినట్టు, పురుషుని వీపుమీద తట్టినట్టు, అయితే ఆ దంపతులు ఇరువురు ఆగ్రహంతో వెచ్చిపోయినట్టు పోలీసులు చెప్పారు.

పురుషునికి కోపంవచ్చి పోలీసు ఆఫీసర్‌పై ఉమ్మివేశాడు.

అసభ్యకృత్యానికి పాల్పడినందుకు, దౌర్జన్యానికి దిగినందుకు పురుషునికి న్యాయమూర్తి 11 నెలల జైలు శిక్ష విధించి నాల్గు నెలల 20 రోజుల శిక్ష విధించారు.

వ్యవసాయ ఆర్థిక సంస్థచే 98 కోట్ల పెట్టుబడి

1973-74 వార్షిక నివేదికలో వెలడి

బొంబాయి, సెప్టెంబర్ 24—వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ పెట్టుబడులు 1973-74 సంవత్సరంలో 40 శాతం పెరిగాయి. సంస్థ 1972-73 లో 65 కోట్లు సహాయం చేయగా, 1973-74 లో 92 కోట్లు సహాయంగా ఇచ్చింది. సంస్థ వార్షిక నివేదికలో ఈ విషయం తెలియజేశారు.

భూమి అభివృద్ధి బ్యాంకుల "సాధారణ" కార్యక్రమాలనుంచి అంతర్జాతీయ అభివృద్ధి సంస్థకు బదిలీ చేసిన బిలియన్లతో కలిపితే ఈ సంస్థ పెట్టుబడులు 98 కోట్లకు పెరిగాయి.

ఈ సంస్థనుంచి ఆర్థిక సహాయం పొందిన రాష్ట్రాలలో ఉత్తరప్రదేశ్‌ది అగ్రస్థానం (19 కోట్లు). ఆ తర్వాత మహారాష్ట్ర 13 కోట్లు, తమిళనాడు 11 కోట్లు, కర్ణాటక 11 కోట్లు సహాయం పొందాయి.

గుజరాత్, హర్యానాలకు ఎనిమిదేసి కోట్లు లభించగా, బీహార్, మధ్యప్రదేశ్‌లకు ఆరేసి కోట్లు లభించాయి. నాగాలాండ్, హిమాచలప్రదేశ్, గోవాలకు ఈ సంస్థ ప్రత్యేకమంగా సహాయం చేసింది.

వివిధ పథకాలకు సంస్థ తరపున ఆర్థిక సహాయం చేయడంలో భూమి అభివృద్ధి బ్యాంకుల ప్రధానపాత్ర కొనసాగింది. ఈ సంవత్సరం యిచ్చిన మొత్తం 98 కోట్లలోను, 80 శాతం అనగా 78 కోట్లు ఈ బ్యాంకుల ద్వారా జరిగింది.

వాణిజ్య బ్యాంకుల ద్వారా పంపిణీ చేసిన సహాయం కూడా గణనీయంగా పెరిగింది. ఈ బ్యాంకులు 1972-73 లో 4.5 కోట్లు చెల్లించగా, 1973-74 లో 17 కోట్లు పంపిణీ చేశాయి.

ఈ సంస్థ 251 కోట్లు వ్యయంకాగల 550 పథకాలను మంజూరు చేసింది. ఈ పథకాలకు 220 కోట్లు సహాయం చేయడానికి అంగీకరించింది.

భావి కార్యక్రమాలు

వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ, ఇకముందు వ్యవసాయంపై పెట్టుబడి పెట్టడాన్ని ప్రోత్సహించడం, వివిధ ప్రాంతాలకు సహాయాన్ని విస్తరింపజేయడంపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరిస్తుంది.

దక్షిణ భారతదేశంలో చిన్న చిన్న కోటల పెంపకం, తీరాన్ధ్ర ప్రాంతాలలో పండుల పెంపకం, బీహార్, బెంగాల్‌లో అడవుల అభివృద్ధి వంటి కొత్త కార్యక్రమాలను ప్రోత్సహిస్తుంది.

చైర్మన్ హెచ్చరిక

వసూలు స్తంభించిపోవడానికి కొంత వరకు కారణమవుతున్న పరపతి సంస్థల ఓవర్ డ్యూల విషయమై శ్రద్ధవహించాలని చైర్మన్ డాక్టర్ ఆర్.కె. హజారి నేడు వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ 11 వ వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ విజ్ఞప్తి చేశారు.

ఈ విధంగా ఓవర్ డ్యూలువున్న సంస్థలకు వ్యవసాయ ఆర్థిక సహాయ సంస్థ సహాయం చేయబోదని ఆయన హెచ్చరించారు. వ్యవసాయానికి సహాయంచేసే సహకార సంఘాలలో ఈ సమస్య అధికంగా వున్నదని ఆయన అన్నారు.

రాష్ట్ర లెజిస్లేచర్ కమిటీ ఢిల్లీ రాక

ప్రభుత్వ పరిశ్రమల నిర్వహణ తీరు పరిశీలనకై

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— రాష్ట్రంలోని ప్రభుత్వ రంగం పరిశ్రమల నిర్వహణ తీరును పరిశీలించడానికి శాసనసభ నియమించిన కమిటీ నేడు హైదరాబాద్ నుంచి ఇక్కడకు వచ్చింది.

ఈ లెజిస్లేచర్ కమిటీకి శ్రీ కాజా రామనాథం చైర్మన్.

ఇటీవల రాష్ట్రంలోని ప్రభుత్వ పరిశ్రమలు, పంపిణీదార ఫ్యాక్టరీలు పనిచేస్తున్న తీరుతెన్నులను ఈ కమిటీ అధ్యయనం చేస్తుంది.

ఈ కమిటీ రాజధానిలో వున్నప్పుడు పార్లమెంటు నియమించిన ప్రభుత్వ సంస్థల అధ్యయన సంఘం చైర్మన్‌తోను, బ్యూరో డైరెక్టర్ జనరల్‌తోను సంప్రతింపులు జరుపుతుంది.

ఈ కమిటీ ఉత్తరప్రదేశ్, హరియానా, హిమాచల్‌ప్రదేశ్—జమ్ము—కాశ్మీర్‌లలో పర్యటిస్తుంది. రోడ్డు రవాణా సమస్యలు, పంపిణీదార ఫ్యాక్టరీల సమస్యలను పరిశీలించడంతోబాటు ఢిల్లీ, హరిద్వార్, లక్నో, కాన్పూర్ మున్నగు ప్రాంతాలలో లఘుపరిశ్రమలు సాధించిన అభివృద్ధిని కూడా పరిశీలిస్తాయి.

లోకసభ స్పీకర్ శ్రీ జి. ఎస్. ఢిల్లాన్ 23 తేదీన పెనాంగ్ నుంచి కౌలాలంపూర్ వచ్చారు.

నిరాఘాటంగా సాగుతున్న సరుకుల అక్రమ రవాణా

బొంబాయి, సెప్టెంబర్ 24—ప్రభుత్వం అక్రమ రవాణాదారులపై విరుచుకుపడుతున్నాకూడా బొంబాయి నగరంలోకి సరుకుల అక్రమ రవాణామాత్రం నిరాఘాటంగా జరుగుతున్నట్టు కన్పిస్తున్నది.

కడచిన వారాంతంలో ఎక్సయిజ్ అధికారులు నగరంలోని వివిధ ప్రాంతాలలో దాడులు జరిపి ఎనిమిది లక్షల 50 వేల రూపాయలు విలువచేసే సరకును స్వాధీనం చేసుకొన్నారు.

మొన్న రాత్రి జుహూబీచ్ వద్ద అవినీతి నిరోధక శాఖ వారు దాడి జరిపి నాల్గు లక్షలు విలువ గల లెక్కలు చేసేయంత్రాలు విదేశీ వస్త్రాలను పట్టుకొన్నారు.

వీటిలో కొన్ని చేతులు 1974లో 80 కోట్ల డాలర్లు, 1975లో 210 కోట్ల డాలర్లు చాలా సులభమైన సరుకులపై అవసరం కాగలదని బ్యాంకు పేర్కొన్నది.

1976లో 1060 కోట్ల డాలర్లనుంచి 1980 లో 2750 కోట్ల డాలర్లు వర్తమాన చెలామణి విదేశీ దీర్ఘకాలిక పెట్టుబడుల అవసరం ఏర్పడుతుందని బ్యాంకు అంచనా వేసింది.

నాసిక్‌లో ఏడు వేల బస్తాల సిమెంటు స్వాధీనం

నాసిక్, సెప్టెంబర్ 24— సిమెంటు అమ్మకం లైసెన్సు వున్న మునిసిపల్ కౌన్సిలర్ ఇసాక్ రంగ్వాలా గిడ్డంగినుంచి ఏడువేల బస్తాల సిమెంటు, కొన్ని దొంగ పత్రాలు పోలీసులు మొన్న ఇక్కడ పట్టుకున్నారు.

రంగ్వాలాకు 21 వేల బస్తాల సిమెంటు కోటా వచ్చింది. అందులో 16 వేల బస్తాలు ఫ్యాక్టరీలకు రిజర్వు చేశారు.

మార్కెట్టులో అయిదు వేల బస్తాలు అమ్ముకోవచ్చు.

నకలు రాగానే నాలుగు వేల బస్తాలు అమ్మివేసినట్టు దొంగరికార్డులు సృష్టించి నట్టు సప్లయి శాఖ అధికారులు తెలియజేశారు. ఆ నకలు సలబ్జీ సంచికి అమ్మినట్టు రసీదులు వ్రాశారు. కాని, తమకు సరుకు ఇవ్వలేదని వారు తెలియజేశారు.

వరమానదేశాల అభివృద్ధి పూర్తిగా కుంటుపడే స్థితి

ప్రపంచబ్యాంకుకి హెచ్చరిక

న్యూఢిల్లీ, సెప్టెంబరు 24— పెట్రోలు ధరలు దేశంలో 1980 లోపల ఎట్టి అభివృద్ధి వుండబోదని ప్రపంచం బ్యాంకు తన వార్షిక నివేదికలో హెచ్చరించింది. ఈనివేదికను నిన్న ప్రకటించారు.

ప్రపంచ ఆర్థిక సంబంధాలలో ఒడుదుడుకులను పరిశీలిస్తూ, దీర్ఘకాలిక విదేశీ పెట్టుబడులు 1974లో 280 కోట్ల డాలర్లు, 1975లో 680 కోట్ల డాలర్లు వర్తమాన దేశాలకు అవసరం కాగలదని బ్యాంకు అంచనా వేసింది.

వీటిలో కొన్ని దేశాలకు 1974లో 80 కోట్ల డాలర్లు, 1975లో 210 కోట్ల డాలర్లు చాలా సులభమైన షరతులపై అవసరం కాగలదని బ్యాంకు పేర్కొన్నది.

1976లో 1060 కోట్ల డాలర్లనుంచి 1980 లో 2750 కోట్ల డాలర్లు వర్తమాన చెలామణి విదేశీ దీర్ఘకాలిక పెట్టుబడుల అవసరం ఏర్పడుతుందని బ్యాంకు అంచనా వేసింది.

ఒకరికి బదులుగా మరొకరు పరీక్షకు హాజరు: ఇద్దరి అరెస్టు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 24—స్థానికంగావున్న ఆంధ్ర బ్యాంకులో ఉద్యోగాలకై అభ్యర్థులను పరీక్షించగా అందులో ఇద్దరు అభ్యర్థులకు బదులుగా పరీక్షరాస్తున్న ఇద్దరిని నిన్న పోలీసులు అరెస్టు చేశారు.

సైదాబాద్ పోలీసుస్టేషన్ సబ్-ఇన్‌స్పెక్టర్ శ్రీ బాల్‌రెడ్డి కేసును దర్యాప్తు చేస్తున్నారు.

గత సంవత్సరంకూడా ఆంధ్రబ్యాంకి వారు పరీక్షలు నిర్వహిస్తుండగా ఇలాంటి సంఘటన జరిగింది.

చూడండి!

90

లావణ్య పిక్చర్స్ వా. రోజు

అనగనగా ఒకతండ్రి

దర్శకత్వం C.S.రావు B.A.(హన్స్)

కథ-చిత్రకళ మహేష్

విజయా వారి సౌజన్యంతో

నెల్లూరు మునిసిపాలిటీ

టెండరు నోటీసు

నెం. EI-10259/74 తి. 20-9-1974

నెల్లూరు మునిసిపాలిటీకి చెందిన రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరువారిచే ఈ దిగువ చెప్పబడిన పనులకు సీలుచేయబడిన టెండర్లు తి. 11-10-74 సాయంత్రం గం. 4.00 ల వరకు స్వీకరింపబడును. ప్రతిపనికి రు. 5/- లు చెల్లించి టెండరు షెడ్యూళ్ళు తి. 5-10-74న గాని, అంతకుముందుగాగాని పొందవచ్చును. టెండరుడిపాజిట్లు తి.10-10-74న గాని అంతకుముందుగాగాని చెల్లించవలెను. ఇతర వివరములు కావలసినవారు ఈ క్రింది సంతకం దారునుండి పొందవచ్చును.

క్ర.నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	టెండరు డిపాజిట్
1.	మద్యపాటివారి బజారు జంక్షను నుండి చాకలి బజారువరకు అచారి స్ట్రీట్‌కు రిపేర్లు చేయుట	రు. 14,500/-	రు. 725/-
2.	నైంటీటోనెవ్ హాస్పిటల్ జంక్షన్ నుండి శ్రీరామ థియేటర్ వరకు సంగనాయకులపేట మెయిన్ రోడ్‌కు రిపేర్లు చేయుట	రు. 25,000/-	రు. 1250/-

(సం) పి. నాగేశ్వరరావు,
కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)
శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిలు

టెండరు నోటీసు నెం. 13 SE/74-75

1. ఈ దిగువ సూచించిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు "K2" పారములో శ్రీశైలం ప్రాజెక్టు సివిల్ సర్కిల్ సూపరింటెండింగు ఇంజనీరు వారిచే శ్రీశైలం ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు 27-10-1974 సాయంత్రము గం. 4-00ల వరకు తీసుకొనబడును. అదేరోజున సదరు టెండరులు సాయంత్రము గం. 4-30 నిలకు సూపరింటెండింగు ఇంజనీరు వారిచే వారి కార్యాలయమునందు తెరవబడును.

క్ర నెం.	పనిపేరు	బయానా ధరావత్తు	టెండరు పారములు ఖరీదు	కంట్రాక్టు కాలపరిమితి
1.	శ్రీశైలంలోని మేసినరి 17 వ బ్లాకునందు EL+610 నుండి EL+660 వరకు కట్టుట	రు. 16,500	రు. 52-00	4 నెలలు

2. టెండరు పారములు ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన విడవ ఎట్టి పరిస్థితులలోను వాపసు చేయబడదు.
3. టెండరు పారముల కొనుటకు దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీరు, శ్రీశైలం ప్రాజెక్టు, సివిల్ సర్కిల్‌వారిపేర, శ్రీశైలం డాం తూర్పు పోస్టు, కర్నూలు జిల్లా, ఆంధ్రప్రదేశ్ చిరునామాకు పంపుకొనవలయును. టెండరు పారముల ఖరీదు శ్రీశైలం ప్రాజెక్టులో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచిమీద "పే అండ్ ఎకౌంట్స్ ఆఫీసరు" శ్రీశైలం ప్రాజెక్టువారి పేరుకు డ్రాపును దరఖాస్తుతో పంపవలయును.
4. టెండరు పారములకు దరఖాస్తులు 17-10-1974 వ తేదీలోగా పంపుకొనవలయును.
5. టెండరు పారములు ఆఫీసు పనిచేయు కాలములో తి. 19-10-1974నుండి 26-10-1974 వరకు పొందకలను. కోరినయెడల పోస్టులో పంపింపబడును. పోస్టులోపంపగోరు వారు మూడురూపాయల తపాలా బిళ్ళలు పోస్టుఖర్చుల నిమిత్తము పంపవలయును.
6. పై సూచించిన పనికిగాను 1 వ తరగతి/2 వ తరగతి కంట్రాక్టరులుగా రిజిస్టరయినవారు, రిజిస్ట్రేషన్ ఆర్డరు జతపరచి దరఖాస్తులు పెట్టుకొనవలయును.

మరి : శ్రీశైలం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరువారి వద్ద రు. 5,000/— నిలకడ ధరావత్తు కలిగియుండిన, సదరు బాండు పూర్తిచేసిన కంట్రాక్టర్లు పై ధరావత్తు క్రింద రు. 11,000 చెల్లించుటకు అనుమతి ఇవ్వబడినది.

ఎస్. వి. లక్ష్మీపతిరావు,
సూపరింటెండింగు ఇంజనీరు, సివిల్ సర్కిల్,
శ్రీశైలం ప్రాజెక్టు.

శ్రీశైలండాం తూర్పుపోస్టు, తి. 19-9-74

Printed and Published by K.L.N. Prasad at Andhra Printer Ltd., Vijayawada-10. Editor Narla Venkateswara Rao

కాశ్మీర్‌పై "కపట వైఖరి"

ఇండియాపై పాక్ ప్రధాని భుట్టో ఆరోపణ

గిల్గిట్, సెప్టెంబరు 24— కాశ్మీరులో ఇండియా కపటోపాయంతో వ్యవహరిస్తున్నదని పాకిస్తాన్ ప్రధాని జె. ఎ. భుట్టో నిన్న ఆరోపించారు. ఇండో-పాక్ సంబంధాలు మరింత మెరుగుపడకపోతే, అది పాకిస్తాన్ తప్పుకాదని కూడా ఆయన అన్నారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో అయిదు రోజుల పర్యటనను నిన్న ఆయన ఇక్కడి నుంచి ప్రారంభిస్తూ, తాను ఇండియాతో సత్సంబంధాలను కోరుతున్నానని,ఇండియా కూడా పాకిస్తాన్‌తో స్నేహంగా వ్యవహరించాలని భుట్టో ఉద్ఘాటించారు.

షేక్ అబ్దుల్లాతో భారత నాయకులు ఇటీవల జరిపిన చర్చలను ఆయన ప్రస్తావిస్తూ, "పాకిస్తాన్ భవిష్యత్తు"పై ఇద్దరు వ్యక్తులు నిర్ణయం తీసుకోజాలరని స్పష్టం చేశారు.

ఏకపక్షంగా ఏదో ఒక మార్పు చేయడం ద్వారా సమస్య పరిష్కారం అయినట్టు వాదించేటంత తేలికైన విషయం "కాశ్మీర్ సమస్య" కాదని ఆయన పేర్కొన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లు, ఒకరిపట్ల మరొకరు కపటోపాయంతో వ్యవహరించి, కాశ్మీర్ విషయం పరిష్కారమైనప్పుడు దురభిప్రాయానికి రాకూడదని భుట్టో చెప్పారు.

పాకిస్తాన్‌పు, అజాద్ కాశ్మీర్ ప్రజలకు ఆమోదయోగ్యంకాని ఎట్టి నిర్ణయమైనా, పూర్తి నిర్ణయం కాజాలదని, ప్రపంచ ప్రజలు కూడా దానిని ఆమోదించరని భుట్టో వక్కాణించారు.

ఇండియా, ఆఫ్ఘనిస్తాన్‌లతో సహా అన్ని పొరుగు దేశాలతోను పాకిస్తాన్ సత్సంబంధాలను కోరుకున్నదని, ఈ విధానంలో భాగమే వచ్చేనెల తమ మాస్కో పర్యటన అని భుట్టో అన్నారు.

రష్యా సహకారంతో యంత్ర పరికరాల పరిశ్రమ విస్తరణ

ఒప్పందంపై ఉభయ దేశాల సంతకాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 24— యంత్ర పరికరాల పరిశ్రమ విస్తరణ, ఆధునికీకరణ కృషిలో ఇండియాకు సోవియట్ యూనియన్ తోడ్పడుతుంది. ఈ మేరకు నిన్న ఇక్కడ ఒక ఒప్పందం కుదిరింది.

ఒప్పందంపై మన దేశంలో ప్రస్తుతం పర్యటిస్తున్న సోవియట్ నిపుణుల బృందం నాయకుడు శ్రీ వి. కె. పొరోష్‌నేవ్, భారీ పరిశ్రమల శాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. ఎం. కోష్ సంతకాలు చేశారు.

1973 నవంబరులో జరిగిన ఇండో-సోవియట్ సహకార ఒప్పందంలో యంత్ర పరికరాల పరిశ్రమ అభివృద్ధికి సహకారం ఒక భాగం. ఈ ఒప్పందం పరిధిలోనే సోవియట్ నిపుణుల బృందం ఇప్పుడు ఇండియాలో యంత్ర పరికరాల పరిశ్రమ పరిశీలనకు పర్యటిస్తున్నది.

ఈ బృందం సెప్టెంబరు 13వ తేదీన మన దేశం వచ్చింది. బొంబాయి, హైదరాబాదు, బెంగుళూరు నందర్శించింది.

కొన్ని సందర్భాలలో యంత్రాలను ఆధునికం చేయవలసి వున్నప్పటికీ, మన దేశపు యంత్ర పరికరాల పరిశ్రమ అత్యున్నత ప్రమాణంలో వున్నదని బృందం అభిప్రాయపడింది.

ఉభయ దేశాలకు ప్రయోజనకరంగా, ఈ రంగంలో సోవియట్ సహకారానికి, విస్తరణకు అవకాశం వున్నదని బృందం భావిస్తున్నది. సోవియట్ యూనియన్‌కు ఎగుమతి చేయడానికి వీలువున్న పరికరాల జాబితాను, సోవియట్ సహకారం అవసరం కాగల అంశాలను బృందానికి సమకూర్చడం జరిగింది.

అరుణాచల్‌ప్రదేశ్‌లో ఆకాశవాణి కేంద్రం

షిల్లాంగ్, సెప్టెంబరు 24— కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి శ్రీ బి.కె. గుల్షార్ అరుణాచల్ ప్రదేశ్‌లో కామెంగ్ జిల్లాలో ఆకాశవాణి తావాంగ్ కేంద్రానికి నిన్న ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా హాజరయిన వారిలో కేంద్ర సమాచార, ప్రసార శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా, అరుణాచల్ ప్రదేశ్ చీఫ్ కమిషనర్ శ్రీ కె. ఎ. ఎ రాజా తమ పందుగ దుస్తులలో పెక్కుమంది గిరిజనులుకూడా వున్నారు.

ఈ కేంద్రాన్ని పదివేల అడుగుల ఎత్తున టూటాన్ సరిహద్దులో ఏర్పాటు చేశారు. 250 వాట్ల ట్రాన్స్‌మిటర్ ఏర్పాటు చేశారు. హిందీ, మోంపా భాషలలో కార్యక్రమాలను ఈ కేంద్రంనుంచి ప్రసారం చేస్తారు.

క్రెమ్లిన్, రెడ్ స్క్వేర్‌ల పునఃసృష్టి

మాస్కో, సెప్టెంబరు 24—మాస్కోలోని ప్రఖ్యాతి చెందిన రెడ్ స్క్వేర్‌ను, క్రెమ్లిన్‌ను పునరుద్ధరిస్తున్నారు. కొన్ని సంవత్సరాల క్రితం శిల్పులు, భవన నిర్మాణంలో నిపుణులైన వారు ఇందుకు ఒక పథకం సిదం చేశారు.

ఈ పథకం ప్రకారం, అమూల్యమైన చారిత్రక చిహ్నాలను తిరిగిపొందుపరుస్తారు. మ్యూజియంలో సహా ప్రస్తుతం వాడకంలో వున్న భవనాలను పునర్నిర్మిస్తారు.

ఈ పునరుద్ధరణ కార్యక్రమంలో వెయ్యి మందికి పైగా శాశ్వత పనివారు, రాతి కట్టడం పనివారు, పిట్టర్లు, ఇతర కార్మికులు రాత్రింబవళ్ళు నిమగ్నమై వున్నారు.

లెనిన్ సమాధికి కుడి-ఎడమలవున్న రెడ్ స్క్వేర్ గెస్ట్ స్టాండ్‌లను ఈ సారి బూడిదరంగు రాతితో నిర్మిస్తారు. ఎడమవైపు స్టాండ్‌ను కడచిన నవంబరులో బాగుచేశారు.

క్రెమ్లిన్ గోడకు నీరు యింకకుండా విధంగా గిచ్చుచేసి, ఆ తర్వాత రంగు వేస్తారు. ఇందువల్ల ఇదివరకటి రంగు అలాగేవుంటుంది. క్రెమ్లిన్ మీది నాలుగు గోపురాలలో రెండింటిని ఇదివరకే బాగుచేశారు.

ఈ మొత్తం పునరుద్ధరణ కార్యక్రమం అరు వారాలలో పూర్తి కాగలదని భావిస్తున్నారు.

శ్రీ వై. బి. చవాన్ అటావా ఆగమనం

అటావా, సెప్టెంబర్ 24— కామన్వెల్త్ దేశాల ఆర్థిక మంత్రుల వార్షిక సమావేశంలో పాల్గొనే నిమిత్తం ఇండియా ఆర్థిక మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడిక్కడకు వచ్చారు. వచ్చే వారంలో వాషింగ్టన్‌లో జరగనున్న ప్రపంచబ్యాంకి సమావేశంలో చర్చకు రానున్న అంశాలపై కామన్వెల్త్ దేశాల ఆర్థిక మంత్రులు పరస్పరం అభిప్రాయాలను తెలియజేసుకుంటారు.

విపణివీథి

విజయవాడ, సెప్టెంబరు 24—

మినుములు క్వింటాల్	190-00
పెసలు	135-00
కందులు	260-00
ధనియాలు	350-00
శనగలు	255-00
వేరుశనగ పూనె	895-00
గుంటూరులో కందులు	270-00
" " మినుములు	200-00
" " పెసలు	215-00
" " శనగలు	260-00
మైదా (99 కిలోలు)	235-00
నెయ్య "	240-00
ధాన్యం	
విజయవాడలో నెంబర్లు	140-00
అక్కుళ్ళు	128-00
గుడివాడలో నంబర్లు	144-00
అక్కుళ్ళు	128-00
మచిలీపట్నంలో నంబర్లు	149-33
అక్కుళ్ళు	134-33
బియ్యం	
విజయవాడలో నెంబర్లు	230-00
అక్కుళ్ళు	200-00
గుడివాడలో నంబర్లు	220-00
అక్కుళ్ళు	200-00
మచిలీపట్నంలో నంబర్లు	230-00
అక్కుళ్ళు	203-00
బెల్లం	
అనకాపల్లిలో ఒకటవ రకం	265-00
రెండవరకం	225-00
మూడవ రకం	215-00
తునిలో ఒకటవ రకం	210-00
" రెండవ రకం	180-00
" మూడవ రకం	170-00
బంగారం, వెండి	
బొంబాయి, సెప్టెంబర్ 23—	
మూసా	531-00
స్టాండర్డ్	524-00
" ప్రయివేటు	535-00
" సావరిన్	415-00
మద్రాసులో సావరిన్	410-00
వెండి పది గ్రాములు	10-20
వెండి (996) (బొంబాయి)	981-00
ఖండి (916)	966-00
కలకత్తా రెడీ	950-00
మద్రాసులో కిలో	1008-00
మిర్చి	
విజయవాడలో సచ్చిమిర్చి లావు	210-00
" సన్నం	170-00
గుంటూరులో జి. 1	800-00
జి. 2	780-00

ముడత, పండుతెగులు, కాయతొలుచు పురుగు, కాయకుళ్లు
అకుమచ్చ మొదలగు వాటి నుండి

మీ మిరప పంటలను రక్షించుకోండి

సిబా-గాయగి వారి

డిమెక్రాన్ 100
నువక్రాన్ 40
నువాన్ 100 ఇసి
మరియు
కుమాన్ ఎల్
లను వాడండి.



డైమెక్రాన్ 100 : మొక్క కణములలోనికి పొడుచుకొని పోయి మిరప పంటపైవచ్చు అన్ని రకముల రసము పీల్చు పురుగులను నివారించు అతి శక్తివంతమైన సిస్టమిక్ మందు.